మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగుళాంబ గద్వాల / నారాయణపేట



# బొజ్జ గణపయ్య.. మళ్లీ రావయ్యా

- తొమ్మిది రోజులపాటు పూజలందుకున్న గణేశుడు
- ఘనంగా నిమజ్జన వేడుకలు
- బందోబస్తు ఏర్పాటు చేసిన పోలీస్ శాఖ
- అర్ధరాత్రి వరకు కొనసాగిన శోభాయాత్రలు

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త:** వినాయక నిమిజ్జన ఉత్సవాలు ఉత్సాహంగా జరిగాయి. తొమ్మిది రోజుల పాటు ప్రత్యేక పూజలందుకున్న గణేశుడు సోమవారం నిమజ్జనానికి తరలారు. నిమజ్జనానికి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎస్పీ జానకీ ఆదేశాల మేరకు మహబూబ్‌నగర్ జిల్లాలో ఎక్కడా ఎలాంటి అవాంతరాలు జరగకుండా పోలీసులు బందోబస్తు చర్యలు తీసుకున్నారు. పోలీస్ శాఖతోపాటు రెవెన్యూ, మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. నిమజ్జనానికి చెరువుల వద్ద ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టారు. మహిళలు, చిన్నారులు, యువకులు పెద్ద ఎత్తున ర్యాలీగా భజనలు, నృత్యాలు, కోలాటాలు వేశారు. మహబూబ్‌నగర్ పరిధిలోని మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో 4చెరువులు, కుంటల వద్ద నిమిజ్జనానికి ఏర్పాటు చేశారు. మహబూబ్‌నగర్ క్లాక్ టవర్ వద్ద అన్ని మండపాల వినాయకులు అక్కడకు చేరుకొని అక్కడి నుంచి ఒక్కొక్కటిగా నిమజ్జనానికి తరలించారు. మహబూబ్‌నగర్‌లో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీ డీకే అరుణ మండపాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు. అదేవిధంగా మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్, కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి చెరువుల వద్ద ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకున్నారు. ఎస్పీ జానకీ ధరావత్ ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు నిర్వహించారు.

నిమజ్జనం ఎక్కడంటే..

**మహబూబ్‌నగర్‌లో..**

- అప్పన్నపల్లి చెరువు గంగోస్‌కుంట (మయూరి పార్క్)
- శ్రీనివాస్ కాలనీలోని పాలకొండ చెరువు
- తాండూరు రోడ్డులోని చిన్నదర్పల్లి చెరువు
- కోయిలకొండరోడ్డులోని వెంకటాపూర్ చెరువు



గణనాథుని శోభయాత్రలో పాల్గొన్న ప్రజలు



బల్మూర్ ఎస్సీ వసతి గృహం

## సమస్యల వలయంలో

# వసతి గృహాలు

- చాలీ చాలని బెడ్లు, దుప్పట్లు
- వెల్టూరు ఎంజేపీలో అందని బెంచీలు..
- నాలుగు నెలలుగా అందని కాస్మోటిక్ బిల్లులు
- బల్మూర్‌లో కనీస వసతులు కరువు

**అచ్చంపేట, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త:** పేదింటి విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారనే ఆలోచనతో ప్రభుత్వాలు మహాత్మాజ్యోతిరావు పూలే బాలికల, బాలుర గురుకుల పాఠశాలలు కస్తూర్బా గాంధీ పాఠశాల, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకుల, వసతి గృహాల్లో వసతులను కల్పించి నాణ్యమైన విద్య, భోజనాన్ని అందించి విద్యాబుద్ధులు నేర్పించాలనే సంకల్పంతో ఏర్పాటు చేశారు. కానీ కొన్ని కారణాలా?, లేక నిర్వాహకుల లోపమో కానీ విద్యార్థులకు అందించాల్సిన భోజనాన్ని మెను ప్రకారం కాకుండా తమ ఇష్టానుసారంగా భోజనాన్ని అందించడం వల్ల విద్యార్థులు అనారోగ్యానికి గురవుతున్న సందర్భాలెన్నో. పాఠశాలలో విద్యాబుద్ధులు నేర్చుకుంటున్న విద్యా ర్థినీ, విద్యార్థులకు టేబుల్స్, వసతి గృహాల్లో బెడ్లు,దుప్పట్లు సకాలంలో అందించకపోగా నేలపై పడుకోవాల్సిన దుస్థితి నెలకొంటుంది. ప్రభు త్వాలు ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాలను బలోపేతం చేసి నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో నూతన వసతి గృహాలను నిర్మాణాలకు పూనుకుంటున్నారు. కానీ కొన్ని మండల కేంద్రాలకు మంజూరైన వసతి గృహల నిర్వహణకు భవనాలు లేకపోవడం వల్ల నియోజకవర్గ కేంద్రాల్లో ఉన్న భవనాలను అద్దెకు తీసుకొని నిర్వహిస్తుండటంతో నిర్వాహకులు తమ ఇష్టానుసారంగా నిర్వహణ కొనసాగించడంతో విద్యార్థినీ, విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదనకు గురవుతున్నారు. తమ పిల్లలను నిబంధనల ప్రకారంగా చూడటానికి వెళ్లిన అనుమతులు లేకుండా, అనారోగ్యానికి గురైన కూడా సకాలంలో తల్లిదండ్రులకు సమాచార మందించకుండా కాలయాపన చేస్తున్న నిర్వాహకులెందరో. ఉప్పునుంతల మండలానికి మంజూరైన మహాత్మా జ్యోతిరావుపూలే బాలికల గురుకుల పాఠశాలకు సొంత భవనం లేకపోవడం వల్ల అచ్చంపేట నియోజకవర్గ కేంద్రంలోని జేఎంజే కళాశాల భవనంలో అద్దెకు తీసుకొని పాఠశాలను నిర్వహిస్తున్నారు. ఈ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థినులకు నేటికి బెంచీలు అందలేదు. పాఠశాల ప్రారంభమై 4 నెలలు గడుస్తున్న నేటికి కాస్మోటిక్స్ బిల్స్ రాకపోవడం శోచనీయంగా మారింది. ఇది ఇలా ఉంటే నిర్వాహకులు మాత్రం తమకేమి పట్టి పట్టన్నట్లుగా వ్యవహరిస్తున్న తీరు కళ్లకు కట్టిన్నట్లు కనిపిస్తోంది. పాఠశాలలో పేరుకుపోయిన చెత్త చెదారాన్ని వారం రోజుల పాటు పాఠశాల ఆవరణలో సంచుల్లో నింపి ఉంచి చెత్త బండి వచ్చినప్పుడే ఈ చెత్తనంతా బండిలో వేసి తరలిస్తున్న వైనం చోటు చేసుకుంటుంది. నిర్వాహకులను దీనిపై తల్లిదండ్రులు ప్రశ్నించగా... చెత్తను తరలించడానికి వాహనం రాలేదని, వారికి ఇవ్వడానికి నిధులు లేవని నిర్లక్ష్యమైన సమాధానాలెన్నో ఉన్నాయి. ఇలా కొనసాగితే విద్యార్థినులకు నాణ్యమైన విద్య, భోజనం అందుతుందా లేదా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. విద్యార్థినులకు అందిస్తున్న భోజన విషయంపై విద్యార్థినుల తల్లిదండ్రులు అడిగి తెలుసుకోవాలనుకున్న నిర్వాహకులు పెట్టే భయానికి బాగానే ఉంది అన్న సమాధానాలు విద్యార్థినుల నుంచి వస్తున్నాయి తప్ప గత 15 రోజుల క్రితం పెరుగు, కారంతో విద్యార్థినులకు భోజనాన్ని అందించనప్పటికి తల్లిదండ్రులకు చెప్పుకునే పరిస్థితి కూడా లేకుండా భయభ్రాంతు లకు గురి చేస్తున్నారు. ఇలాంటి సంఘటనలను తెలుసుకున్న తల్లిదండ్రులు నిర్వాహకులను ఎందుకిలా చేస్తున్నారని అడుగగా... మంచిగానే పెడుతున్నాం కదా సమాధానమిస్తూ దాటవేస్తున్నారు. అదే విధంగా నియోజకవర్గ కేంద్రం లోనే నిర్వహిస్తున్న బాలుర మహాత్మా జ్యోతి రావుపూలే పాఠశాలలో కూడా ఇదే తతంగం కొనసాగుతుంది. నాణ్యమైన భోజనాన్ని అందించకుండా ఉడకని అన్నం, నీళ్లచారు అందించడం వల్ల విద్యార్థినులు అనారోగ్యభారిన పడేందుకు అవకాశాలు ఉన్నాయి. బల్మూర్ మండలంలోని ఎస్సీ బాలుర, బీసీ బాలికల వసతి గృహం, కేజీ బీవీ పాఠశాలలో బెడ్స్ షీట్స్, ప్లేట్స్ 3 సంవత్సరాల నుంచి అందించకపోవడంతో



నిరూపయోగంగా ఉన్న టాయిలెట్స్



పాఠశాల ఆవరణలో సంచుల్లో నింపి ఉంచిన చెత్త, చెదారం

-మిగతా3లో..

# నేడు ప్రజాపాలన దినోత్సవం

- మహబూబ్‌నగర్ కలెక్టర్ విజయేంద్రబోయి

**మహబూబ్‌నగర్ బ్యూరో,సెప్టెంబరు 16 ప్రభాతవార్త :** తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల 17న ఉదయం 10 గం.లకు పాలకొండ సమీపంలో ఉన్న సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలో రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించనున్నట్లు జిల్లా కలెక్టర్ విజయేందిరబోయి ఒక ప్రకటనలో తెలిపారు. ముందుగా మంత్రి ఉదయం 9.15 గం.లకు ఆర్అండ్‌బి అతిథి గృహం వద్ద ఉన్న అమరవీరుల స్మారక స్థూపానికి పుష్పగుచ్చాలతో నివాళులర్పిస్తారని, అనంతరం సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయం చేరుకుని అక్కడ జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తారని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా పోలీసు గౌరవ వందనం, జాతీయ గీతాలాపన, తెలంగాణ రాష్ట్ర గీతాలాపన ఉంటుందని, అనంతరం జిల్లా ప్రజలనుద్దేశించి ముఖ్య అతిథి సందేశం ఉంటుందని, విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ, స్టాల్స్ సందర్శన ఉంటాయని ఆమె తెలిపారు.

# రక్తదానం, విద్యాదానం గొప్పవి

- మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి
- మిలాద్ ఉన్ నబీ సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు



రక్తదానం చేసిన వారిని అభినందిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో,సెప్టెంబరు 16 ప్రభాతవార్త :** రక్తదానం, విద్యాదానం రెండు గొప్పదానాలని, వీటిని మించిన దానం మరొకటి లేదని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం మహబూబ్‌నగర్ టీం సోషల్ వర్కర్స్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో మిలాద్ ఉన్ నబి పండగను పురస్కరించుకుని అల్మాస్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఉచిత రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించి, మాట్లాడుతూ అన్ని దానాల కన్నా రక్తదానం మిన్న అని, అత్యవసర సందర్భాలలో ఎంతో మంది ప్రాణాలను కాపాడేది ఈ రక్తమే అని, అలాగే విద్యాదానం చేస్తే ఎందరో జీవితాలను నిలబెట్టి, వారి భవిష్యత్తుకు బాటలు వేసిన వారమవుతామని ఆయన చెప్పారు. మంచి పనులు చేయడంలో మన మహబూబ్‌నగర్ నంబర్ వన్ కావాలని ఆయన ఆకాంక్షించారు. రక్తదానంలో పాల్గొన్న రక్తదాతలకు ప్రశంసాపత్రం అందించి అభినందించారు. నిర్వాహకులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. అనంతరం రెడ్‌క్రాస్ సభ్యులను, నిర్వాహకులను మెమెంటోలు అందించారు. కార్యక్రమంలో మైనార్టీ ఫైనాన్స్ కార్పోరేషన్ ఛైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, మున్సిపల్ ఛైర్మన్ ఆనంద్‌గౌడ్, మార్కెట్ కమిటి ఛైర్మన్ బెక్కరి అనిత మధుసూదన్‌రెడ్డి, వైస్ ఛైర్మన్ పెద్ద విజయ్‌కుమార్, రెడ్‌క్రాస్ సంస్థ ఛైర్మన్ లయన్ నటరాజ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లక్ష్మణ్‌యాదవ్, మహ్మద్ అజాజ్, ఫయాజ్, ఇబ్రహీం ఖాద్రి, మహ్మద్ అబ్దుల్ రహీం, కాలేద్ నవీద్, మజర్ షహీద్, హమ్మద్ అల్తాఫ్, రెడ్‌క్రాస్ బాబుల్‌రెడ్డి, పీర్ మహ్మద్ సాదిక్ పాల్గొన్నారు.

# ఉత్సవాలతో గ్రామంలో ఐక్యత చాటాలి

- నారాయణపేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్



**నారాయణపేట టౌన్,సెప్టెంబరు 16 ప్రభాతవార్త:** ప్రజలంతా ఉత్సవాలతో కుల మతాల మధ్య బేధం లేకుండా ఐక్యత చాటాలని ఎస్పీ యోగేష్ గౌతమ్ తెలిపారు. సోమవారం నారాయణపేట మండలం కోటకొండ గ్రామంలో గణేష్ నిమజ్జనం సందర్భంగా జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ముఖ్య అతిథిగా పాల్గొని గణేష్ విగ్రహం వద్ద పూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ వినాయక ఉత్సవాల కోటకొండ గ్రామంలో ఇంత పెద్ద మొత్తంలో జరపడం చాలా సంతోషదాయకమైన విషయం అని తెలిపారు. ఆ విఘ్నేశ్వరుని కృపతో తాము అనుకున్న పనులుఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలని తాము అనుకున్న కోరికలు నెరవేరాలని భగవంతుని ప్రార్థిస్తున్నానని తెలిపారు. కార్యక్రమంలో సిఐ శివశంకర్, పేట రూరల్ ఎస్సై రాముడు, బిజెపి అధ్యక్షుడు పగుడాకుల శ్రీనివాసులు, విశ్వహిందూ పరిషత్ ప్రచార ప్రముక్ పగడాకుల బాలస్వామి, ఉత్సవ కమిటి సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలలో

# బిజెపి జెండా ఎగురవేయాలి

- మహబూబ్‌నగర్ ఎంపి డికె అరుణ



మాట్లాడుతున్న ఎంపి డికె అరుణ

**బాలానగర్,సెప్టెంబరు 16 ప్రభాతవార్త:** రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో బిజెపి పార్టీ ఊహించని విధంగా పుంజుకునేందుకు, స్థానిక ఎన్నికలు సత్తా చాటేందుకు ప్రతి కార్యకర్త ఓ సైనికుని మాదిరిగా పని చేయాల్సిన అవసరం ఉందని మహబూబ్‌నగర్ ఎంపి డికె అరుణ సూచించారు. సోమవారం ఈ మేరకు బాలానగర్, రాజాపూర్ తదితర మండలాలకు చెందిన బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఆమె ప్రత్యేక సమావేశం నిర్వహించి స్థానిక ఎన్నికల సమరంపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్టీ బలోపేతం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో సర్పంచ్‌లుగా, ఎంపిటిసిలుగా, వార్డు మెంబర్లుగా విజయం సాధించాలంటే నూతన సభ్యులను చేర్పించాల్సిందేనని తెలిపారు. ప్రతి కార్యకర్త బాధ్యతగా ప్రతి బూతులో అన్ని వర్గాల వారిని కలిపి 100 మందిని బిజెపిలో చేర్పించాలని అప్పుడే సర్పంచ్, ఎంపిటిసి, జడ్పీటిసి ఎన్నికల్లో బిజెపి జెండా ఎగురవేయగలమని తెలిపారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజా క్షేత్రములో ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేయాలన్నారు. భారతీయ జనతా పార్టీ కేంద్రంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించాలని, దేశహితం కోసం బిజెపి చేపట్టిన కార్యక్రమాల గురించి అవగాహన కల్పించాలని కోరారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు బాలకృష్ణ, జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, పాలమూరు విష్ణు వర్ధన్‌రెడ్డి బిజెపి జడ్చర్ల నియోజకవర్గం ఇంఛార్జి పులమోని నర్సింహులు, బాలత్రిపుర సుందరి, మండల అధ్యక్షుడు శ్రీశైలం, అశోక్‌గుప్తా,బాలానగర్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ యాదవ్, బిజెవైఎం మండల అధ్యక్షుడు కుమార్‌నాయక్, బిజెవైఎం బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు అశుపల్లి వేణుకుమార్, పెద్ద సంఖ్యలో బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెగిన బీమా కాల్వను పూడ్చేది ఎప్పుడో?

- నిధులు మంజూరు కాలేదంటున్న అధికారులు?
- విత్తనాలు వేస్తున్నాం.. సాగునీరు కావాలంటున్న రైతులు



ఇటీవల కురిసిన భారీ వర్షాలకు బీమా 16వ ప్యాకేజీ వద్ద గండిపడ్డ ప్రధాన కాలువ

**వీపనగండ్ల సెప్టెంబర్ 16 ప్రభాతవార్త:** ఇటీవల కురిసినటువంటి భారీ వర్షాలకు శ్రీరంగాపూర్ నుండి వచ్చే బీమా కాల్వ కల్వరల్ల గ్రామ సమీపంలోని వెంకటేశ్వర బావి దగ్గర తెగిపోయి పోవడం వల్ల సాగునీరు ముందుకు రాకపోవడంతో రబ్బికి విత్తనాలు వేసుకుంటున్న రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాక భారీ వర్షాలకు తెగిన బీమా కాలువ ను పుడ్చడానికి రాష్ట్ర ప్రభుత్వం నుండి ఇప్పటి వరకు నిధులు రాలేదని ఈ తెగిపోయిన అంటువంటి గండ్లు పూరచాలంటే దాదాపు 15 లక్షల పైగా నిధులు అవసరమని బీమా అధికారులు చెప్పారు. శ్రీరంగాపూర్ నుండి పుల్గర్ జెర్ల కల్వరల్ల వీపనగండ్ల సంపత్ రావు పల్లి తూముకుంట తదితర గ్రామాలకు వెళ్లే 16వ ప్యాకేజీ కాలువ మొత్తము కూడా అక్కడక్కడ మరమ్మతులు చేయవలసి ఉంటుందని రైతులు అంటున్నారు. ఇటీవల కురిసినటువంటి వర్షాలకు కాలువ ఇరువైపులా ఎక్కి పారడంతో అక్కడక్కడ గండ్లు పడ్డాయని భవిష్యత్తులో మళ్లీ ఇలా జరగకుండా కాల్వ ఎత్తు పెంచవలసిన అవసరం అవసరం ఉందని అంటున్నారు. అయితే దాదాపు ఈ కాల్వ కింద 21 వేల ఆయకట్టుకు సాగునీరు అందుతున్నట్లు అధికారులు తెలుపుతున్నారు దీన్ని ఇప్పటివరకు రాష్ట్ర ఎక్సైజ్ టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణరావు పరిశీలించడానికి కూడా రాలేదని రైతులు అంటున్నారు. అయితే ఈ బీమా కాల్వ ద్వారా వీపనగండ్ల దగడపల్లి సంపత్‌రావు పల్లి సంగినేనిపల్లి తూముకుంట తదితర గ్రామాల రైతులకు సాగునీరు అందించవలసిన అవసరం ఉన్నది అయితే ఇటీవల కురిసిన వర్షాలకు గండిపడి నీళ్లంతా పొలాల మీద పడి వాగులో నుండి గోపాల్‌దిన్నె రిజర్వాయర్‌కు పోతున్నాయి. దాంతో నీళ్ల ముందుకు రాకపోవడం వల్ల వేసినటువంటి వరి పంటలకు సాగునీరు అందక ఇబ్బంది అవుతుందని రైతులు వాపోతున్నారు. అంతేకాక భారీగా కురిసినటువంటి వర్షాలకు భూములు అన్ని కూడా గట్టిగా అయ్యి తడి ఎండిపోవడంతో రబ్బికి విత్తనాలు వేసుకోవాలంటే ఇబ్బందికరంగా అవుతుందని రైతులు అంటున్నారు. ప్రస్తుతం దీని కింద వేరుశనగ మినుముల పంటలను ఎక్కువగా వేయడం జరుగుతుంది. బీమా కాల్వ పై ఆధారపడి పంటలు వేసుకునే రైతులకు ప్రస్తుతం నీళ్ల రాకపోయే సరికి ఇవి వస్తావా రావా అనే సందిగ్ధంలో రైతులు ఉన్నారు. తక్షణమే మంత్రి బీమా కాల్వను సందర్శించి నీళ్ల వదలడానికి అధికారులను పూరమాయించి రైతులకు భరోసా ఇవ్వలని కోరుతున్నారు. గత సంవత్సరం కూడా కాలువలో నీళ్ల రాకపోవడం సరికి సంపత్రావుపల్లి తూముకుంట కొండూరు గ్రామాల శివారులో పంటలు అన్ని కూడా చేతికి వచ్చిన సమయంలో ఎండిపోవడం జరిగింది. అందుకోసం రైతులు ముందే తమ పంటలను వేసుకోవడానికి చొరవ చూపుతున్నారు. దీనికి అనుగుణంగా బీమా కాల్వ కింద సాగు చేసే రైతులకు భరోసా కల్పించాలంటే తక్షణమే తెగిపోయినటువంటి కాలువను పూడ్చి సాగునీరు అందిస్తే రైతులు తమ భూములను తడుపుకుని చదును చేసుకుని విత్తనాలు వేసుకోవడానికి అవకాశం ఉంటది అయితే ఈ కాల్వగత సంవత్సరం కూడా ఎక్కువ నీళ్ల

-మిగతా3లో..

# పోలేపల్లిలో రికార్డులెక్కడ?



- కొత్త సెక్రెటరీకి రెండు నెలలైనా రికార్డులు అప్పగించని పాత సెక్రెటరీ
- అనుమానం వ్యక్తం చేస్తున్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి
- ఎంపిడిఓకు ఫిర్యాదు చేసినా చర్యలు శూన్యం
- ఆయనపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తా

**జడ్చర్ల,సెప్టెంబరు 16 ప్రభాతవార్త:** మండలంలోని పోలేపల్లి పంచాయతీలో రికార్డులు టాంపరింగ్ చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. జిల్లాలోనే అత్యంత కీలకమైన ఈ పంచాయతీలో గత ప్రభుత్వ హయాంలో జరిగిన అక్రమాలను కప్పి పుచ్చుకోవడానికి ప్రయత్నిస్తున్నారని జడ్చర్ల ఎమ్మెల్యే జనుంపల్లి అనిరుధ్‌రెడ్డి ఆరోపించారు. ఈ ఉదంతం వివరాల్లోకి వెళ్తే పోలేపల్లి పంచాయతీ సెక్రెటరీగా శివప్రసాద్ గత ప్రభుత్వ హయాంలో దాదాపు నాలుగున్నర ఏళ్లపాటు పని చేశారు. ఆయన సెక్రెటరీగా కొనసాగిన కాలంలో పంచాయతీలో కోట్లాది రూపాయల లావాదేవీలు జరిగాయి. వీటిలో అక్రమాలు చోటు చేసుకున్నాయనే ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలోనే శివప్రసాద్‌ను పోలేపల్లి నుంచి బదిలీ చేసి ఆయన స్థానంలో లక్ష్మీనారాయణను సెక్రెటరీగా నియమించగా ఆయన పోలేపల్లి పంచాయతీ సెక్రెటరీగా గత జులై నెల 20వ తేదీన బాధ్యతలు చేపట్టారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం కొత్త సెక్రెటరీ బాధ్యతలు చేపట్టిన వెంటనే పాత సెక్రెటరీ పంచాయతీకి సంబంధించిన రికార్డులు అన్నింటిని కొత్త సెక్రెటరీకి అప్పగించాల్సి ఉండగా శివప్రసాద్ ఇప్పటివరకూ ఆయనకు రికార్డులు అప్పగించలేదు. ఈ విషయంగా లక్ష్మీనారాయణ జిల్లా పంచాయతీ అధికారి ఫిర్యాదు చేసినా రికార్డుల అప్పగింతకు ఇప్పటి వరకూ ఎలాంటి చర్యలు తీసుకోలేదు. తాను కూడా ఈ విషయంలో వెంటనే చర్యలు తీసుకోవాలని జడ్చర్ల ఎంపిడిఓకు చెప్పినా ఇప్పటిదాకా ఎంపిడిఓ కూడా ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి సోమవారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఈ వ్యవహారంలో ఎంపిడిఓ స్పందించకపోతే ఆయనపై కూడా చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తానని చెప్పారు. పోలేపల్లి పంచాయతీలో గత నాలుగున్నర ఏళ్ల కాలంలో ఆరుకోట్ల దాకా ఆర్థిక లావాదేవీలు జరగ్గా వాటిలో అక్రమాలు జరిగినట్లు తనకు ఫిర్యాదులు అందాయని వెల్లడించారు. గతంలో జరిగిన అక్రమాలను కప్పి పుచ్చుకోవడానికి రికార్డులను టాంపరింగ్ చేయడానికే రికార్డులను కొత్త సెక్రెటరీకి ఇవ్వడం లేదని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అందుకే గత ఐదేళ్ల కాలంలో పోలేపల్లి పంచాయతీలో జరిగిన ఆర్థిక లావాదేవీలపై విజిలెన్స్ అధికారులకు కూడా ఫిర్యాదు చేయనున్నట్లు అనిరుధ్‌రెడ్డి వివరించారు. ఇప్పటికైనా పోలేపల్లి పంచాయతీ రికార్డులు కొత్త సెక్రెటరీకి అప్పగించడానికి సంబంధిత అధికారులు తక్షణం చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి డిమాండ్ చేశారు.

**శృతి మరణంపై లోతుగా దర్యాప్తు...**

గచ్చిబౌలి రెడ్‌స్టోన్ హోటల్‌లో సోమవవారం అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన నర్సింగ్ విద్యార్థిని శృతి మృతిపై లోతుగా దర్యాప్తు చేయాలని ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి పోలీసు అధికారులను కోరారు. జడ్చర్లకు చెందిన శృతి మృతిపై ఎమ్మెల్యే గచ్చిబౌలి పోలీసులతో మాట్లాడి సంఘటన వివరాలు అడిగి తెలుసుకున్నారు. శృతి మృతిపై ఆమె తల్లిదండ్రులు అత్యాచారం,హత్యగా అనుమానిస్తున్న నేపథ్యంలోఈ సంఘటనపై లోతుగా దర్యాప్తు చేసి శృతి కుటుంబానికి న్యాయం చేయాలని అనిరుధ్‌రెడ్డి పోలీసు అధికారులను కోరారు.

## కరాటే పోటీలలో సత్తా చాటిన విద్యార్థులు


పథకాలు సాధించిన కరాటే విద్యార్థులు

**కొత్తకోట సెప్టెంబర్16 ప్రభాతవార్త :** ఈనెల 15 వ తేదీన మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల పట్టణంలోని చంద్ర ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన జాతీయ స్థాయి కరాటే పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలకు కొత్తకోట పట్టణానికి చెందిన గాడ్స్ ఓన్ వారియన్స్ చోటు ఖాన్ కరాటే దు ఇండియా చెందిన విద్యార్థి విద్యార్థులు పాల్గొని చక్కటి ప్రతిభ కనబరిచి బంగారు వెండి పథకాలు సాధించారు.ఇవే కాకుండా కొత్తకోటకు ఓవరాల్ ఛాంపియన్షిప్ కూడా కైవసం చేసుకున్నారని క్లబ్ ఫౌండర్ అబ్దుల్ నబి తెలిపారు. వీరిలో ఎండిఆయాన్,అనిరుద్,లక్ష్మీకాంత్‌రెడ్డి,నాని, హర్షవర్ధన్, బిట్టు, అభిజిత్ బంగారు పథకాలు,వైశ్విక్,తేజ్‌గౌడ్, అయాన్ రెడ్డి,ఎండి నవాజ్,చరణ్,హర్షవర్ధన్,గౌతమ్, బృందా పవన్,జస్వంత్,వెండి పథకాలుసాధించారాని తెలిపారు. బాలికల విభాగంగా మేఘన ,లాస్య,ఏకంబరి, యోగేశ్వరి, అన్విత బంగారు పథకాలు,హాఫీజ్ వెండి పథకం సాధించారలని తెలిపారు. అదేవిధంగా మన కొత్తకోటకు ఓరల్ చాంఫియన్షిప్ కైవసం చేసుకోవడంజరిగిందని అన్నారు. ఈ విద్యార్థి విద్యార్థులు శిక్షించినట్లు జి హరీష్ యాదవ్,జాఫర్ ,సాధిక్, ఇంతియాజ్, సోను లను వేదికపై ముఖ్య అతిథుల చేతుల మీదుగా మెమోటో శాలువతో సన్మానించడం జరిగిందని తెలిపారు. ఈ విద్యార్థులు కతాస్ కుమ్మితే వెపన్స్ విభాగాలలో పాల్గొని ఈ పథకాలు సాధించారని తెలిపారు. గెలుపొందిన విద్యార్థులను క్లబ్ సీనియర్ మాస్టర్స్ ఎంఏ ఇఫ్తార్, రఫీ, ఖాద్రి,వెంకటేష్ ,పరమేష్,అరవిందచారి, శివరాజ్, జాంగిర్, సుమ, అంజి,మంజునాథ్ అభినందించారు.

## బాధితునికి నిత్యావసర సరుకులు అందజేత



**కొత్తకోట సెప్టెంబర్ 16 ప్రభాతవార్త:** కొత్తకోట పట్టణంలోని 14వ వార్డులో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రిక్షా తోచని స్థితిలో ఉండగా ఖజే.ఎస్. రాములు షౌండేషన్" స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు అతనికి 25కిలోల సన్న బియ్యం,గోధుమపిండి, కందిపప్పు, మంచి నూనె,సబ్బులు,ఇతర నిత్యావసరాలు అందించి ధైర్యాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా బాధితుడు ఆపదలో నిత్యవసర సరుకులు అందిం చిన సంస్థ సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతూ దాతలు,ప్రభుత్వం ఇంటి నిర్మాణానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జె.ఎస్.ఆర్.షౌండేషన్ నిర్వాహకులు జె.సతీష్ రాజు, మహిమ రాజు,కర్ణ కుమార్, లెక్చరర్ సంతోష్ రాజు,సునీల్ కుమార్ పాల్గొన్నారు.

## చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం


కూలీలతో మాట్లాడుతున్న నాయకులు

**కొత్తకోట సెప్టెంబర్ 16 ప్రభాతవార్త:** భవాని నిర్మాణరంగా కార్మికుల సమస్యల సాధనకు చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని తెలంగాణ ప్రగతిశీల భవన నిర్మాణ కార్మిక సంఘం వనపర్తి జిల్లా అధ్యక్షుడు ప్రసాద్ పిలుపు సోమవారం కొత్తకోటలోని పని అడ్డ దగ్గర నిర్మాణ రంగ సమస్యల పరిష్కారం కోసం సభ ఏర్పాటు చేసి మాట్లాడారు.ప్రసూతి, పెళ్లి, సహజ మరణ,ప్రమాద సహాయాన్ని యధా స్థానంలో సంక్షేమ బోర్డు ద్వారానే కొనసాగించాలని డిమాండ్ చేశారు.కార్మికుల సమస్యల సాధన కోసం తెలంగాణ ప్రగతిశీల భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 18న వనపర్తిలో జరిగే ధర్నా కార్యక్రమంలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. ఇన్సూరెన్స్ సామాన్లను సంక్షేమ బోర్డు ద్వారానే కొనసాగించాలి ప్రైవేట్ సంస్థలకు అప్పగించరాదని అన్నారు. భవన నిర్మాణ కార్మికులకు ఫింఛన్ సౌకర్యాన్ని కల్పించాలని, పిఎఫ్ సౌకర్యం,నిర్మాణరంగ కార్మికులకు వ్యక్తిగత పనిముట్ల అవసరాల నిమిత్తం ఐదు లక్షల లోన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.పెళ్ళి కానుక సహాయాన్ని డెలివరీ సాయాన్ని లక్ష రూపాయలకు పెంచాలని సహజ మరణ సాయాన్ని ఐదు లక్షలకు పెంచాలని ప్రమాద సాయాన్ని 10 లక్షల పెంచాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పద్మ ,నరసింహులు, మరియమ్మ, సరోజ, శివమ్మ, మాధవి,శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్పైని సన్మానించిన వివిధ వర్గాల నాయకులు



**వీపనగండ్ల సెప్టెంబర్ 16 ప్రభాతవార్త:** ఇటీవల వీపనగండ్ల మండల కేంద్రానికి వచ్చిన ఎస్పై కె రాణికి వివిధ వర్గాల నాయకులు కార్యకర్తలు సోమవారం నాడు సన్మానం చేసి సత్కారించారు. ఈ సంద ర్భంగా దండోరానాయకులు మీసాల శ్రీనివాసులు,మీసాల నాగ రాజు, మీసాల రాము, సహదేవుడు తో పాటు కాంగ్రెస్ నాయకులు వల్లభాపురం ,నారాయణరెడ్డి, మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు , సుదర్శన్ రెడ్డి రఘునాథ్ రెడ్డి, సగనమోని వెంకటస్వామి, అలియాస్ వైఎస్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోదల బీరయ్య యాదవ్,పాము రాజశేఖర్, శ్రీరామాంజనేయ యూత్ కార్యకర్తలు శేఖర్ యాదవ్, వీరాబాబు తదిత రులు సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా వారితో వీపనగండ్ల ఎస్పై కె రాణిమాట్లాడుతూ గ్రామాలలోఎక్కడ కూడా అశాంతికి తావు లేకుండా తామంద˘రూ సహకరించాలని ఆమె వారిని కోరారు. వినాయక చవితి సందర్భంగా నిమజ్జనం చేస్తున్న వారు ఎలాంటి గొడవలకు పాల్పడకుండా సహకరించాలని ఆమె వారందరినీ కోరారు. మండలంలో ప్రశాంతంగా సమస్యలు పరిష్కరించుకోవాలని ఎవరు కూడా ఎలాంటి గొడవలు పడవద్దని ఆమె సూచించారు.

## ఘనంగా కుంభం శివకుమార్‌రెడ్డి జన్మదిన వేడుకలు


కుంభం శివకుమార్‌రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

**నారాయణపేట టౌన్,సెప్టెంబరు 16 ప్రభాతవార్త:** జనహృదయనేత, మాజీ నారాయణపేట డిసిసి అధ్యక్షులు కుంభం శివకుమార్‌రెడ్డి జన్మదిన వేడుకలను సోమవారం ఆ పార్టీ కార్యకర్తలు ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కార్యకర్తలు కేకని కట్‌చేసి స్వీట్లు పంచుకున్నారు. అనంతరం పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ జనం మెచ్చే నాయకుడు ప్రజలకు ఏ సమస్య వచ్చిన నేనున్నానంటూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నటువంటి వ్యక్తి కుంభం శివకుమార్‌రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే పర్ణికరెడ్డి, కుంభం శివకుమార్‌రెడ్డి ఆశీస్సులతో నియోజకవర్గం అనుకున్నంత అభివృద్ధి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా, మండల వివిధ గ్రామాల పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి స్వచ్ఛతా కార్యక్రమాలు

**ఉప్పునుంతల,సెప్టెంబరు 16 ప్రభాతవార్త :** ఈనెల 17నుంచి అక్టోబర్ రెండవ తేదీ వరకు అన్ని గ్రామ పంచాయతీలలో స్వచ్ఛత కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు మండల అభివృద్ధి అధికారి మోహన్‌లాల్ తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్వచ్ఛత ఈ సేవ కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలో అన్ని గ్రామ పంచాయతీలలో ప్రత్యేక శానిటేషన్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఇందుకోసం నేడు ఉదయం 10 గం.లకు ఉప్పునుంతల గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి మోహన్‌లాల్ ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశానికి గ్రామ సంఘాలు, ప్రజా ప్రతినిధులు, యువకులు, గ్రామ పెద్దలు, మహిళలు, అధికారులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## కాకర్ల భీమయ్యకు ఘన సన్మానం



**నారాయణపేట టౌన్,సెప్టెంబరు 16 ప్రభాతవార్త :** పట్టణంలోని సరస్వతీ నగర్ మారుతి ఫ్రెండ్స్ గణేష్ కమిటీ ఆధ్వర్యంలో కాకర్ల భీమయ్యను సోమవారం ఘనంగా సన్మాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మారుతి ఫ్రెండ్స్ గణేష్ కమిటి సభ్యులు మాట్లాడుతూ మూడో వార్డులో ఆయన చేస్తున్న సేవలు, మాజీ కౌన్సిలర్ కాకర్ల నారాయణమ్మ భర్త అన్నారు. వార్డు సమస్యలతో పాటు ప్రతి సంవత్సరం గణపతి ఉత్సవాల్లో భాగస్వాములు అవుతారన్నారు. అంతకు ముందు విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు చేపట్టితీర్థ ప్రసాదాలు స్వీకరించారు. సన్మానించిన వారిలో మారుతి ఫ్రెండ్స్ యువసంఘం నాయకులు శివ, తరుణ్, శ్రీనివాస్‌రెడ్డి, రాఘవేందర్, దయాకర్, ప్రకాష్, బాల్‌రెడ్డి, నారాయణరెడ్డితో పాటు తదితరులు పాల్గొన్నారు.

### అమ్మవారి ఆలయ శరన్నవరాత్రులకు వచ్చే

## భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి

■అల్లంపూర్ ఎమ్మెల్యే విజయుడు ■దేవి శరన్నవరాత్రుల ఉత్సవాల పోస్టర్లను విడుదల చేసిన ఎమ్మెల్యే


దేవి శరన్నవరాత్రుల మహోత్సవాల పోస్టర్లను విడుదల చేస్తున్న దృశ్యం


అమ్మవారి ఆలయంలో పూజలు చేస్తున్న అల్లంపూర్ ఎమ్మెల్యే విజయుడు

**ఇటిక్యాల సెప్టెంబర్16 ప్రభాతవార్త:** అలంపూర్ పట్టణంలో వెలసిన ఐదవ శక్తిపీఠం జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయ దేవి శరన్నవరాత్రుల మహోత్సవాలకు వచ్చే భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని అల్లంపూర్ ఎమ్మెల్యే విజయుడు ఆలయ అధికారులకు సూచించారు. సోమవారం అల్లంపూర్ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలకు సంబంధించి ఆహ్వాన పత్రికలు కరపత్రాలు పోస్టర్లను ఆలయ చైర్మన్ చిన్న కృష్ణయ్య నాయుడు, యువ పురంధర్ కుమార్‌తో కలిసి అలంపూరు ఎమ్మెల్యే విజయుడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయుడు మాట్లాడుతూ జోగులాంబ అమ్మవారి ఆలయానికి దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు ఆలయ అధికారులు అర్చకులు స్వాగతం పలికి ఆలయంలో ప్రత్యేక పూజలు చేయించి శేష వస్త్రంతో సత్కరించి తీర్థప్రసాదాలను అందజేశారు. అదే విధంగా గోశాలను సందర్శించి గోవులకు సంబంధించిన అంశాలపై తెలుసుకుని గోవులకు సరైన సౌకర్యాలు కల్పించాలని ఈఓ పురం దర్ కుమార్‌ను ఎమ్మెల్యే విజయుడు సూచించారు. అలాగే పట్టణంలోని గణనాధుని ఎమ్మెల్యే దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలోజోగులాంబ బాలయ్య చైర్మన్ చిన్న కృష్ణయ్య నాయుడు, వైస్ చైర్మన్ శేఖర్ రెడ్డి, ఈవో పురందర్ కుమార్, ఆలయ ప్రధాన అర్చకుడు ఆనంద్ శర్మ కౌన్సిలర్ ఇంతియాజ్ అలీ, నాయకులు వెంకట్రామయ్య శెట్టి, సదానందమూర్తి, రాజన్న, శ్రీనివాస్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, ఆయాగ్రామాల నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా బొజ్జ గణపయ్య నిమజ్జనం


గణనాధుల నిమజ్జనం చేస్తున్న దృశ్యం

**నారాయణపేట టౌన్,సెప్టెంబరు 16 ప్రభాతవార్త:** తొమ్మిది రోజుల పాటు మండపాల్లో పూజలందుకున్న గణనాథులను సోమవారం దామరగిద్ద మండల కేంద్రంలో నిమజ్జనానికి తరలించారు. గణనాథులను గ్రామ పురవీధుల ఊరేగింపు నిర్వహించారు. యువకులు రికార్డు డాన్సులు, కోలాటాలు వేస్తూ ఆడుతూ పాడుతూ ఆనందోత్సవాల మధ్య వేడుకలను జరుపుకున్నారు. ఆదివారం 12 తర్వాత మండపాల నుండి బయటికి వచ్చిన గణనాథులు సోమవారం సాయంత్రం వరకు ఊరేగింపు కొనసాగింది. గ్రామంలోని శాంతినగర్ యువజన సంఘం, గాంధీనగర్, రాంనగర్, ఈశ్వరినగర్, శివాజీనగర్, ఎస్ఎస్‌కే సమాజ్ ఆధ్వర్యంలో చేపట్టిన అలంకరణలు పలువురిని ఆకట్టుకున్నాయి. కొన్ని యువజన సంఘాల ఆధ్వర్యంలో లడ్డు వేలం పాట నిర్వహించారు.ఆసక్తి కనబరిచిన పలువురు లడ్డును కైవసం చేసుకున్నారు. లడ్డు కైవసం చేసుకున్న సభ్యునికి ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో సన్మానించి లడ్డును అందజేశారు. లడ్డును ఎవరైతే కైవసం చేసుకుంటారో వారికి సకల సంపదలు, ఆ కుటుంబం సుఖ సంతోషాలు కలిగేందుకు వినాయకుడి ఆశీస్సులు ఎప్పుడూ ఉంటాయని ప్రజలవిశ్వాసం. అనంతరం గ్రామానికి సమీపంలో ఉన్న చెరువులు, బావుల్లో నిమజ్జనం చేశారు. వినాయకుని ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్పై రాజు ఆధ్వర్యంలో చోటు చేసుకోకుండా ఎస్పై రాజు ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘాల నాయకులు, భక్తులు, గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

## మొల్గర సదగోడు గ్రామాల మధ్య దెబ్బతిన్న ఆర్అండ్‌బి రోడ్డు

◆ బాగు చేయాలని అధికారులకు వినతి


మొల్గర సదగోడు గ్రామాల మధ్య దెబ్బతిన్న ఆర్అండ్‌బి రోడ్డు దృశ్యం

**ఉప్పునుంతల,సెప్టెంబరు 16 ప్రభాతవార్త :** ఇటీవల కురిసిన ఈ వర్షాలకు మండల పరిధిలోని సదగోడు మొల్గర గ్రామాల మధ్య ఆర్అండ్‌బి రోడ్డు దెబ్బతిని ప్రమాదకరంగా మారిందని వెంటనే ఆర్అండ్‌బి శాఖ అధికారులు స్పందించి రోడ్డు బాగు చేయాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కొత్త రవిందర్‌రావు అధికారులను కోరారు. ఉప్పునుంతల, వంగూరు మండలాలకు సంబంధించిన అచ్చంపేట కల్వకుర్తి ప్రధాన రహదారి కావడంతో ఆర్టీసి బస్సులు, ఆటోలు తిరుగుతూ నిరంతరం రద్దీగా ఉండే ఈ రోడ్డు పాడై పోవడంతో ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నట్లు ఆయన అన్నారు. అజాగ్రత్తగా వాహన చోదకులు నడిపితే అధోగతిని, రాత్రివేళలో రోడ్డు సైడ్ కనిపించక ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని అన్నారు. చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్లు కాకుండా ముందు జాగ్రత్తగా సంబంధిత శాఖ అధికారులు స్పందించి దెబ్బతిన్న రోడ్డుకు సత్వరమే మరమ్మతులు చేపట్టాలని ఆయన కోరారు.

## బొజ్జ గణపయ్యను దర్శించుకున్న మాజీ జడ్పి చైర్మన్


పట్టణంలోని డౌదర్ పల్లి,నల్లకుంట వినాయక విగ్రహాలకు పూజలు నిర్వహించిన మాజీ జడ్పి చైర్మన్ సరిత, కాంగ్రెస్ నాయకుల

**గద్వాల, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త:** గద్వాల పట్టణంలోని బిసి కాలనీ, నల్లకుంట కాలనీలో ఏర్పాటు చేసిన వినాయక కులను జడ్పి మాజీ చైర్మన్ తిరుపతయ్యలతో పాటు కాంగ్రెస్ నాయకులు దర్శించుకున్నారు. బిసి కాలనీ యూత్ ఏర్పాటు చేసిన వినాయకుని వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు టీఎన్ఆర్ జగదీష్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం, నల్లకుంట వినాయకుని వద్ద మాజీ కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిపాటి వెంకటేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాలను జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత తిరుపతయ్య ప్రారంభించారు. అనంతరం సరిత తిరుపతయ్య మాట్లాడుతూ ప్రజలందరికీ విఘ్నేశ్వరుని ఆశీస్సులు ఉండాలని, ఆయురారోగ్యాలు,సకల సంపదలు సిద్ధించాలని, గణనాధుని అనుగ్రహంతో మంచి పనులకు విఘ్నాలు తొలగిపోయి,ప్రజలందరికీ సకల శుభాలు కలగాలని, విజయాలు సిద్ధించాలని సరిత తిరుపతయ్యలు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మధుసూదన్ బాబు, ఎల్లప్ప,కొటేష్, డిటిడిసి నర్సింహులు,నాగేంద్ర యాదవ్, రంజిత్ కుమార్, నంబర్ నర్సింహులు, జయకృష్ణ,అల్వాల రాజశేఖర్ రెడ్డి, కుర్వ శ్రీనివాసులు, దడవాయి నర్సింహులు, పెదొడ్డి రామకృష్ణ, మనోజ్, మధు, గోపి, కిట్టు నాయకులు, కార్యకర్తలు వినాయకుడి యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సైక్లింగ్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



**మక్తల్,సెప్టెంబరు 16 ప్రభాతవార్త:** ఖేలో ఇండియా సైక్లింగ్ పోటీలలో మక్తల్ నియోజకవర్గ విద్యార్థులు పాల్గొని, విశేష రీతిలో ప్రతిభ కనబరిచినట్లు సైక్లింగ్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి బి.గోపాలం తెలిపారు. నిజామాబాద్‌లో ఇటీవల జరిగిన పోటీల్లో బి.అనిత (లిట్ ఏంజిల్స్ స్కూల్, మక్తల్) మూడోస్థానం పొంది మెమెంటోను టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ రమేష్, శ్రీనాథ్ ద్వారా అందుకున్నట్లు తెలిపారు. అలాగే సి.అక్షయ ఐదోస్థానం (మక్తల్), గాయత్రి 8వ స్థానం (కన్మనూర్), వి. లావణ్య 11వ స్థానం (బొందల కుంట), బి.పల్లవి 14వ స్థానం (కన్మనూర్), జైత్ర 17వ స్థానం (కర్ని), ఎం.సృజన 25వ స్థానం (పాతర్‌చెడు), పి. శ్రావణి 26వ స్థానం (దాసర్‌దొడ్డి), ఎం.శైలజ 28వ స్థానం (దాసర్‌దొడ్డి),ఎం. శైలజ28వ స్థానం (రుద్రసముద్రం), ఆర్. అశ్విని 30 స్థానం (నర్వ) సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సోమవారం ఆయన మక్తల్ పట్టణంలో శాలువాలతో సన్మానించి ప్రత్యేకంగా అభినందించారు.

## నేడు ప్రజాపాలన దినోత్సవం

**ఉప్పునుంతల,సెప్టెంబరు 16 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నేడు ప్రజాపాలన దినోత్సవం నిర్వహిస్తున్నట్లు మండల అభివృద్ధి అధికారి మోహన్‌లాల్ తెలిపారు. సెప్టెంబర్ 17ను పురస్కరించుకుని మండల ప్రత్యేక అధికారిచే మండల పరిషత్ కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తారని ఆయన తెలిపారు. ఈ ప్రజా పాలన దినోత్సవంలో ప్రజా ప్రతినిధులు,అధికారులు, పురప్రముఖులు,ఉద్యోగులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## వినాయక విగ్రహం దగ్గర అన్నదానం



**వంగూరు, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త:** వంగూరు మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కాలనీలో ఏర్పాటు చేసిన విఘ్నేశ్వరుడి మండపం వద్ద నిమజ్జనాన్ని పురస్కరించుకొని సోమవారం నిర్వాహకులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. విఘ్నేశ్వరుడిని ప్రతిష్టించిన రోజు నుంచి ఉదయం, సాయంత్రం వేళల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తి భావంతో రాత్రి వేళల్లో మహిళలు బతుకమ్మ, కోలాటాల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి తమ భక్తిని చాటుకుంటున్నారు. యువకులు కోలాటాలు వేస్తూ కోలాహలం నిర్వహిస్తున్నారు. నిమజ్జన కార్యక్రమాన్ని పురస్కరించుకొని గ్రామంలోని పురవీధుల గుండా విఘ్నేశ్వరుడిని ఊరేగింపుగా తీసుకెళ్లి ప్రసాదాన్ని భక్తులకు పంపిణీ చేశారు. అన్నదాన కార్యక్రమ నిర్వాహకులు రాజారంగారావు, ఎల్లగౌడ్, మురళి గౌడ్, రాఘవేందర్‌గౌడ్, మహేష్‌గౌడ్, సుమన్, అన్నదాన కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గణేష్‌రావు, మాజీ జిల్లా కోఆప్షన్ సభ్యులు హామీద్, గ్రామపెద్దలు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

**కొత్తకోట సెప్టెంబర్ 16 ప్రభాతవార్త:** కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో కోట్ల ఆంజనేయ స్వామి దేవాలయంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం దగ్గర గైనోళ్ల బీసం నరోత్తమ్ రెడ్డి విగ్రహ కమిటీ సభ్యులు,భక్తుల కోరిక మేరకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వినాయకుని దర్శించుకొని మొక్కులు చెల్లించారు. అలాగే ఆలయం దగ్గర ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో పట్టణంలో ఉన్న ప్రముఖులు ఆయా పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజాపాలన దినోత్సవం వేడుకలకు ముఖ్య అతిథిగా ఏపీ జితేందర్‌రెడ్డి

**గద్వాల,సెప్టెంబర్16 ప్రభాతవార్త:** 17న మంగళవారం ఉదయం 10 గంటలకు కలెక్టర్ కార్యాలయంలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి, రాష్ట్ర ప్రభుత్వ క్రీడా సలహాదారుడు, ఏపీ జితేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని పతాకావిష్కరణ గావించెదరుఅని జిల్లా కలెక్టర్‌సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు.

## వినాయక విగ్రహం దగ్గర అన్నదానం

**కొత్తకోట సెప్టెంబర్ 16 ప్రభాతవార్త:** కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో కోట్ల ఆంజనేయ స్వామి దేవాలయంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం దగ్గర గైనోళ్ల బీసం నరోత్తమ్ రెడ్డి విగ్రహ కమిటీ సభ్యులు,భక్తుల కోరిక మేరకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వినాయకుని దర్శించుకొని మొక్కులు చెల్లించారు. అలాగే ఆలయం దగ్గర ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో పట్టణంలో ఉన్న ప్రముఖులు ఆయా పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిపిఎం పార్టీ విస్తృత సమావేశానికి తరలి రావాలి

**వీపనగండ్ల సెప్టెంబర్ 16 ప్రభాతవార్త:** అక్టోబర్ 9 ,10 తేదీలలో సిపిఎం వనపర్తి మూడవ మహాసభలు వీపనగండ్ల మండల కేంద్రంలో జరుగుతున్న సందర్భంగా నేడు సిపిఎం పార్టీ కార్యకర్తల విస్తృత సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని సిపిఎం పార్టీమండల కార్యదర్శి దొడ్లబాల్‌రెడ్డి తెలిపారు. ఆయన సోమవారం నాడు విలేకరులతో మాట్లాడుతూ సిపిఎం పార్టీ జిల్లా మహాసభలు ఈ ప్రాంతంలో గతంలో ఎన్నడూ కూడా నిర్వహించలేదని పార్టీ బలంగాఉండి ప్రజాసమస్యలపై అనునిత్యం పోరాటం చేసే సిపిఎం పార్టీ మహాసభలు వీపన గండ్ల మండలకేంద్రంలో జరగడం ఎంతోవిశిష్టత కూడుకున్న మహాసభని ఆయనతెలిపారు.ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ ,సిపిఎం వనపర్తి జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్‌హాజరవుతారని ఆయన తెలిపారు. మండలంలోని కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

## ఇసుక ట్రాక్టర్ సీజ్

**భూత్పూర్,సెప్టెంబర్ 16,ప్రభాతవార్త:** భూత్పూర్ మండలం పోతులమడుగు వాగు నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను సోమవారం సీజ్ చేసినట్లు భూత్పూర్ పోలీస్ ఎస్సై చంద్రశేఖర్ తెలిపారు.గ్రామానికి చెందిన గుద్దేటి రవికుమార్ తన సొంత స్వరాజ్ మజ్డా ట్రాక్టర్‌లో ఇసుకను లోడ్ చేస్తు న్నట్లు సమాచారం లభించగా,పీఎస్‌లోకానిస్టేబుల్‌గా పనిచేస్తున్న రంజిత్‌కుమార్,హెడ్‌కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న శేఖర్‌చారిలను వాగువద్దకు పంపించినట్లు ఎస్సై చంద్రశేఖర్ తెలిపారు. ట్రాక్టర్‌కు సరైన పత్రాలు లేవని తేలిందని ఎస్సై తెలిపారు.తమ కానిస్టేబుల్,హెడ్‌కానిస్టేబుల్ వీరిరువురిచ్చిన సమాచారం మేరకు అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను సీజ్ చేసి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై చంద్రశేఖర్ తెలిపారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

**పెబ్బేరు సెప్టెంబర్16 ప్రభాతవార్త:** పెబ్బేరు మండలం గుమ్మడం గ్రామానికి చెందిన బిక్కిరి కురుమన్న అకాల మరణం, చెందిన విషయాన్ని ఎమ్మెల్యే మేఘారెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. తక్షణమే స్పందించి బాధిత కుటుంబానికి 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం గ్రామ కాంగ్రెస్ నాయకుల ద్వారా మృతుని భార్య చిట్టెమ్మకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లెల వెంకట్రాంరెడ్డి, కే రాఘవేందర్ చారి, ఎం రంజిత్‌కుమార్,ఎన్ విష్ణుకుమార్‌ఎం మద్దిలేటి, జి శాంతయ్య,కే కురుమన్న, ఎం వెంకటేశ్వర్లు, ఎన్ లక్ష్మణ్,బి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మండపం దాత గోవిందు నాయకుడికి ఘన సన్మానం

**పెబ్బేరు సెప్టెంబర్ 16 ప్రభాతవార్త:** పెబ్బేరు మండలం వైశాఖాపూరం గ్రామంలో ముదిరాజ్ కాలనీలో గణేష్ మండపాన్ని నిర్మించిన గ్రామ కాంగ్రెస్ నాయకుడు న్యాయవాది గోవిందు నాయకుడును సన్మానించిన యువజన సంఘం నాయకులు కాలనీవాసులు సన్మానించడం జరిగింది. ప్రజల మధ్య ఉంటూ ప్రజలకునిత్యం సేవలందిస్తున్నగోవిందు నాయుడుకి అభినందనలు తెలియజేస్తున్నముదిరాజ్ యువజన సంఘం నాయకులు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే అయ్యప్ప వర్ధంతి

**కొత్తకోట సెప్టెంబర్ 16 ప్రభాతవార్త:** వనపర్తి ఎమ్మెల్యే దివంగత అయ్యప్ప చేసిన సేవలు చరిత్రలో రికార్డు సృష్టించాయని 50 సంవత్సరాల క్రితమే కొత్తకోటను అభివృద్ధి చేసి చరిత్ర సృష్టించారని పలువురు కొనియాడారు. మాజీ ఎమ్మెల్యే అయ్యప్ప 13వ వర్ధంతి సందర్భంగా సోమవారం చౌరస్తాలో గల అయ్యప్ప విగ్రహానికి పార్టీలకతీతంగా నేతలు పాల్గొని పుష్పాంజలి ఘటించి ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకొని కొనియాడారు. కొత్తకోట మీదుగా జాతీయ రహదారి సాధించి బస్టాండ్ నిర్మించి జూనియర్ కళాశాల,పోలీస్ స్టేషన్,కో యాక్సియల్ సెంటర్, బీడీ దవాఖానా,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఈ ప్రాంత నిరుపేద ప్రజలకు ఇండ్లు నిర్మించి మాజీ ఎమ్మెల్యే అయ్యప్ప రికార్డు సృష్టించి చరిత్రలో నిలిచారని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అయ్యప్ప కుటుంబం సభ్యులతో పాటు వివిధ పార్టీల నేతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రోగులకు ఫ్రూట్స్ పంపిణీ

**పెబ్బేరు సెప్టెంబర్ 16 ప్రభాతవార్త:** పెబ్బేరు పట్టణ కేంద్రంలో మహమ్మద్ ప్రవక్త పుట్టినరోజు సందర్భంగా పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ హాస్పిటల్ నందు వ్యాధి గ్రస్తులకు తదితరులకు, బీచుపల్లి శ్రీ ఆంజేయ స్వామి వారి దేవాలయం నందు బిక్షాటన చేస్తున్న పేద మహిళలకు వృద్ధులకు ఫ్రూట్స్ కిట్‌ను అందజేసిన ఎంఐఎం మండల అధ్యక్షులు ఎండి అప్రోచ్, ఈ సందర్భంగా మాట్లాడుతూ మానవ సేవనే మాధవసేవగా సర్వమత సారాంశంగా పేదలకు తనకు తోచిన సహాయం అందిస్తుందని తెలిపారు.కార్యక్రమంలో పెబ్బేరు ఎంఐఎం పార్టీ మండల అధ్యక్షుడు ఎండి అప్రోజ్, ఉప అధ్యక్షుడు జకీర్, జాయింట్ సెక్రటరీ మస్తాన్, ఎస్‌సి సెల్ అధ్యక్షుడు జయరాజ్,ఇర్ఫాన్, మజ్జు ,రెహాన్, సమీర్, మునీర్, ముస్తాక్, తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎస్ సుబ్బలక్ష్మికి ఘన నివాళి



**జడ్చర్ల,సెప్టెంబరు 16 ప్రభాతవార్త:** జడ్చర్ల పట్టణంలో సోమవారం సంస్కార భారతి ఆధ్వర్యంలోని కర్ణాటక సంగీత కళాకారిణి ఎమ్మెస్ సుబ్బలక్ష్మి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనురాగిణి ఆశ్రమంలో ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షులు జైపాల్‌రెడ్డి మాట్లాడుతూ ఎం.ఎస్ సుబ్బలక్ష్మి కర్ణాటక సంగీతంలో అభిరుచులు ఆమె మీనాక్షి, పంచరత్నం, భజగోవిందం, విష్ణు సహస్రనామం,వెంకటేశ్వర కీర్తనలు, సుప్రభాతం, సంగీత శ్లోకాలు అమితమైన భక్తురాలు. 1975 పద్మభూషణ్ అవార్డు, 1998లో భారతరత్న ఆమెను వరించాయని ఆమె సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంస్కార భారతి సభ్యుడు గోనెల రాధాకృష్ణ, అనురాగిణి విద్యార్థులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో మిలాద్ ఉన్ నబీ వేడుకలు






**కల్వకుర్తి, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త:** మిలాద్ ఉన్ నబీ వేడుకలను ముస్లిం సోదరులు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. మొహమ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకొని బారా రబ్బీల్ అవ్వల్ రోజున ముస్లిం సోదరులు మిలాద్ ఉన్ నబీ వేడుకలను ప్రతి ఏటా మస్జిద్‌లలో అంగరంగా వైభవంగా నిర్వహించుకుంటారు. ఆదివారం రాత్రి మస్జిద్‌లను విద్యుద్దీపాలతో శోభయామనంగా అలంకరించి ప్రత్యేక నమాజ్‌లను చేపట్టారు. కల్వకుర్తి మున్సిపాలిటితో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో మిలాద్ ఉన్ నబీ వేడుకలను ముస్లిం సోదరులు అత్యంత భక్తి శ్రద్ధలతో నియమ నిష్టలతో చేపట్టారు. ఆయా మస్జిద్‌లలోని మత గురువులు మొహమ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకొని మొహమ్మద్ ప్రవక్త యొక్క జీవిత చరిత్రను వివరించారు. బారా రబ్బీల్ అవ్వల్ రోజున ముస్లిం సోదరులు ప్రతి ఏటా మొహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలను నిర్వహించుకుంటారని వారు పేర్కొన్నారు. ప్రవక్త బోధనలు సమాజంలో ఐకమత్య స్ఫూర్తిని పెంచాయని వారు సూచించారు. మొహమ్మద్ ప్రవక్త చూపిన మార్గంలో మనందరం శాంతి, సహజీవనం, సోదర భావంతో మెలుగాలని వారు కోరారు.ప్రతి ఒక్కరు సర్వత్రా సుఖ, సంతోషాలతో వర్ధిల్లాలని ప్రత్యేక బోధన గావించారు. మస్జిద్‌లో మత గురువు గురించి బోధించిన సందర్భంగా మస్జిద్ కమిటీల ఆధ్వర్యంలో పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. మొహమ్మద్ ప్రవక్త పుట్టిన రోజు సందర్భంగా మిలాద్ ఉన్ నబీ పండుగను పురస్కరించుకొని సోమవారం ముస్లిం సోదరులు జులూస్ నిర్వహించారు. ముస్లింలు పెద్ద సంఖ్యలో జెండాలు చేతబట్టి నినాదాలు చేస్తూ ర్యాలీలోపాల్గొన్నారు.మొహమ్మద్ ప్రవక్తసూక్తులను బోధిస్తూ జులూస్ కార్యక్రమం పట్టణం, గ్రామాల్లోని పుర వీధుల గుండా నిర్వహించారు.అనంతరం ఆయా మస్జిద్‌ల వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మార్చాల గ్రామంలో నిర్వహించినవేడుకల్లో చిన్నారులచేఅధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించిఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొన్న చిన్నారులకు మస్జిద్ కమిటీ తరుపున బహు మతులను అందించారు.

**భూత్పూర్, సెప్టెంబర్ 16,ప్రభాతవార్త:** ఇస్లాం మత ప్రవక్తలలో అగ్రగణ్యుడు ప్రవక్తలలో చివరివాడైన మొహ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకుని యావత్ ప్రపంచ ఇస్లాం మతస్థులు,ముస్లింలు జరిపే ఈద్ మిలాద్–ఉన్–నబీ పండుగ వేడుకల్ని సోమవారం భూత్పూర్‌లో ముస్లింలు ఎంతో పవిత్రం గాను,ఘనంగాను నిర్వహించారు.భూత్పూర్ పట్టణ ముస్లిం మత పెద్దలు,ముస్లింలు, నాయకులు మజీద్‌లలో ఆదివారం రాత్రి జాగరణలు నిర్వహించి సోమవారం మజీద్‌లలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి,పట్టణంలో ఊరేగింపు,ప్రదర్శన నిర్వహించారు. అనంతరం విందు భోజనాలేర్పాటు చేసి అన్నదానాలు నిర్వహించారు.ఈద్‌మిలాద్ ఉన్‌నబీనిభూత్పూర్ పట్టణ ముస్లింలకుభూత్పూర్‌మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్‌తో ఇతర నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

**గద్వాల, సెప్టెంబర్16, ప్రభాతవార్త:** గద్వాల పట్టణం ఒంటెలపేట వీధి యందు మస్జిద్లో రెండు రోజులు పాటు జల్సా మిలాదున్ నభి సభ మహ్మాద్ ప్రవక్త జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు మర్కజి మీలాద్ కమిటీ అధ్యక్షులు నిర్వాహకులు, మొహమ్మద్ షఫీ ఉల్లా తెలిపారు. ఈ కార్యక్రమానికి మత పండితులు, మౌలానాలు, కవులు, మొహమ్మద్ ప్రవక్త జీవిత విశేషాలను కొనియడారు. మొహమ్మద్ మౌలానా సయ్యద్ మోహియుద్దీన్ ఖాద్రి, మీర్జా సైపుల్లా బేగ్ ఖాద్రి సమొహ్మద్ షాకీర్ ఆహేమద్ ఖాద్రి లు పాల్గొని మొహమ్మద్ ప్రవక్త జీవిత విశేషాలు ప్రజల కు వివరించి చెప్పారని షఫీ ఉల్లా తెలిపారు. ఈ కార్యక్రమం సయ్యద్ ఫారుక్ పాషా ఖాద్రి ఆధ్వర్యంలో జరిగినదన్నారు. కె. జహంగిర్, బాబో తజిమ్ముల్,రషీ చాంద్‌పాషా, సారెమ్మ,అధికి సంఖ్య ముస్లింని సోదరులు పాల్గొని మహ్మద్ ప్రవక్త జన్మదిన కార్యక్రమాన్ని జయప్రదం చేసినారు అని షఫీ ఉల్లా తెలిపారు.

**ఉప్పునుంతల,సెప్టెంబరు16 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో ముస్లింలు ఈద్ మిలాద్ ఉన్ నబి మహ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకుని సోమవారం ముస్లింలు భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. మస్జీద్ ఏ యూసుఫ్‌ను విద్యుద్దీపాలతో అలంకరించారు. ఆదివారం రాత్రి మసీదు ఆవరణలో మసీదు ఇమామ్ ఎంఎ గఫార్ ఆధ్వర్యంలో జాగరణ చేసి నాథ్, సలాం కార్యక్రమాన్ని నిర్వహించారు.పిల్లలు, యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పలువురు ఇస్లాం ధర్మానికి అనుగుణంగా ప్రత్యేక హోదా దీక్షలను చేపట్టారు. ప్రత్యేక ప్రార్థనల అనంతరం మహ్మద్ ప్రవక్త జీవితం ఆయన బోధనలను గుర్తు చేసుకుంటూ ఖురాన్ పఠనం చేశారు. జామా మసీదు ఆవరణలో సోమవారం కుల మతాలకతీతంగా ప్రజల్లో శాంతి చేకూరి మనుషులంతాఐక్యంగా ఉండాలని కోరుతూ ముస్లింలు ప్రార్థనలు నిర్వహించారు. మహ్మద్ ప్రవక్త సందేశం మనలో ప్రతి ఒక్కరిని సామరస్యం, సౌభ్రాతృత్వం మార్గంలో ముందుకు సాగేలా ప్రేరేపిస్తుందని పలువురు వక్తలు అన్నారు. పలువురు నాయకులు, ముస్లిం సోదరులకు పండగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

**లింగాల,సెప్టెంబరు 16 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో ముస్లింలు ఈద్ మిలాద్ ఉన్ నబి మహ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకుని సోమవారం భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. విద్యుత్ దీపాలతో జామా మసీదును అందంగా అలంకరించారు. మసీద్ ఆవరణలో ఆదివారం రాత్రి జాగరణ చేసినాథ్ సలాం కార్యక్రమాన్ని నిర్వహించి, పిల్లలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రతిభ కనబర్చిన పిల్లలకు గుడ్ లక్ లేడీస్ కార్నల్ రఫీ బహుమతులను వితరణ చేశారు. సాంప్రదాయ పద్ధతిలో కొందరు ముస్లింలు ఉపవాసం ఉండి ప్రత్యేక ప్రార్థనల అనంతరం మహ్మద్ ప్రవక్త జీవితం ఆయన బోధనలను గుర్తు చేసుకుంటూ ఖురాన్ పఠనం చేశారు. కుల మతాలకతీతంగా మసీద్ ఆవరణలో సామూహిక అన్నదానం చేశారు. ప్రజల్లో శాంతి చేకూరి మనుషులంతా ఐక్యంగా ఉండాలని కోరుతూ ముస్లింలు ప్రార్థనలు నిర్వహించారు. కులమతాలకతీతంగా పలువురు నాయకులు ముస్లిం సోదరులకు పండగ శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో ముస్లిం నాయకులు పాల్గొన్నారు.

**ఖిల్లాఘణపురం సెప్టెంబర్ 16 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని సోఫియా మజీద్ ఆవరణలో సోమవారం మిలాద్ ఉన్ నబీ మహమ్మద్ ప్రవక్త జన్మదిన సందర్భంగా ముస్లిం సోదరులు రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లింలతో పాటు పలువురు హిందువులు రక్తదానం చేయడంహర్షించదగిన విషయమనిఎస్సై సురేష్ గౌడ్ అన్నారు. కుల మతాలకు అతీతంగా అన్ని వర్గాల వారురక్తదాన శిబిరంలోపాల్గొని 20యూనిట్ల రక్తంసేకరించినట్లు మజీద్‌కమిటీ వారు తెలిపారు .అనం తరం మజీద్ కమిటీ వారు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ ఇంతియాజ్ ఖాజమైనుద్దీన్ ఇబ్రహీం అజీమ్,ఇజాజ్ ఖయ్యూం,జిల్లావికలాంగుల సంఘం అధ్య క్షులు రమేష్, ప్రకాష్,బాలరాజు, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేచే ఎల్‌ఓసి పత్రం అందజేత



**నారాయణపేట టౌన్,సెప్టెంబరు 16 ప్రభాతవార్త :** నారాయణపేట మండలం లింగంపల్లి గ్రామానికి చెందిన నక్కలి ఎల్లప్ప అనే బిజెపి కార్యకర్తకు సోమవారం సివిఆర్ భవన్‌లో 2 లక్షల 50 వేల ఎల్ఓసి పత్రాన్ని అందజేశారు. నియోజకవర్గంలో ప్రతి ఒక్కరికి సహాయ సహకారాలు అందించే భవన్ ప్రజా భవన్ అన్నారు. ఎల్ఓసి పత్రం పంపిణీలో కాంగ్రెస్ నాయకులతో తదితరులు ఉన్నారు.

## మార్కెట్ కమిటీ అధ్యక్షుడు, ఉపాధ్యక్షులకు సన్మానం



మార్కెట్ కమిటీ అధ్యక్ష, ఉపాధ్యక్షులను సన్మానిస్తున్న దృశ్యం

**నారాయణపేట టౌన్,సెప్టెంబరు 16 ప్రభాతవార్త :** నూతనంగా ఎన్నికైన నారాయణపేట వ్యవసాయ మార్కెట్ కమిటి అధ్యక్షులు, ఉపాధ్యక్షుల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో భాగంగా సోమవారం మార్కెట్ కమిటి అధ్యక్షులు సదాశివరెడ్డి, ఉపాధ్యక్షులు కోనంగేరి హన్మంతులను టౌన్ బిల్డర్ వెంకట్‌రాములు, మాజీ ఎంపిపి దానపుల్ల కథలప్పలు సన్మానించారు.

## వినాయకుడికి జిల్లా ఎస్పీ పూజలు



పూజలు నిర్వహిస్తున్న జిల్లా ఎస్పీ

**నారాయణపేట టౌన్,సెప్టెంబరు 16 ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలోని శ్రీనివాస కాలనీలో ఏర్పాటు చేసిన గణపతి విగ్రహం దగ్గర సోమవారం జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ గణపతి విగ్రహానికి పూజజా కార్యక్రమం నిర్వహించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించి, అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. కార్యక్రమంలో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## రోగులకు పండ్లు, స్వెటర్స్ పంపిణీ

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త:** సమాజంలోని మానవులంతా సమానమని చాటిన గొప్ప ప్రవక్త మహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమని ముస్లిం మైనార్టీ నాయకులు మహమ్మద్ హబీబుర్రహ్మాన్, మహమ్మద్ హబీబ్ ఖాన్, మహమ్మద్ ఖాదర్‌లు అన్నారు. మహమ్మద్‌ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రముఖ పూల వ్యాపారి ఖాదర్ సారథ్యంలో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో రోగులు, బాలింతలకు పండ్లు, బెడ్లు, చిన్న పిల్లలకు చలి కలుగకుండా స్వెటర్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని దర్మాలు మనవత్వాన్ని చాటుతాయని మనమంతా మనుషులమనే భావనతో వెళ్లినప్పుడే సమానత్వం సాధ్యమవుతుందన్నారు. ప్రవక్త చూపిన మార్గంలో ముస్లిం యువత నడవాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ సోదరులు మహమ్మద్ నిజాం, సీనియర్ జర్నలిస్టు అహ్మదుల్లా ఖాన్, మదర్సా కమిటీ సభ్యులు మహమ్మద్ అలీమ్, ఇస్మాయిల్, ఖాజాబాబా,జహంగీర్, రహెమాన్ ఖాన్, రహీం, అజాంలతో పాటు యువకులు పాల్గొన్నారు.



## గిరిజనులు అన్ని రంగాల్లో రాణించాలి

◆ నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్‌రెడ్డి



వినాయక పూజ యువకులతో పాటు పాల్గొన్న ఎమ్మెల్యే

**బిజినపల్లి,సెప్టెంబరు 16 ప్రభాతవార్త:** పట్టణాలకు సుదూర ప్రాంతాల్లో జీవనం సాగించే గిరిజనులు అన్ని రంగాల్లో రాణించాలని ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్‌రెడ్డి కోరారు. మండలంలోని ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్‌రెడ్డి సుడిగాలి పర్యటన చేశారు. లట్టుపల్లి గ్రామంలో మైల్డ్‌స్టోన్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నప్రసాద కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం చిన్న పేరు తండాలోని ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. తండాల్లో నెలకొన్న సమస్యలపై గిరిజనులు విన్నవించిన సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కార మార్గాలను త్వరలోనే చూస్తానని హామీ ఇచ్చారు. అనంతరం లట్టుపల్లి గ్రామంలో ఆయా యువజన సంఘాల గణనాథులను దర్శించుకున్నారు. వెలుగొండ గ్రామంలో కాంగ్రెస్ నాయకులు కృష్ణారెడ్డి భార్య దశదినకర్మలో పాల్గొన్నారు. పలు కార్యక్రమాల్లో మండల పార్టీ అధ్యక్షుడు మిద్దె రాములు, మాజీ సర్పంచ్‌లు గంగనమోని తిరుపతయ్య, అమృత్‌రెడ్డి, నాయకులు ముక్తార్, ఈశ్వర్, శ్రీనివాస్, బాల్యానాయక్, ప్రేమ్‌లాల్, పాండు,క్రిష్ణ, దేవా నారాయణ, విక్యాచంద్రు, పాండు, దీపక్, కృష్ణప్రసాద్, పీర్య మంగిలాల్, కృష్ణ నాయక్,రాజు, మహేష్ పాల్గొన్నారు.

## బాంబు డిస్పోజల్ స్క్వాడ్ ఆకస్మిక తనిఖీలు



తనిఖీలు చేస్తున్న డాగ్ స్క్వాడ్

**నారాయణపేట టౌన్,సెప్టెంబరు 16 ప్రభాతవార్త :** జిల్లా కేంద్రంలో బాంబు డిస్పోజల్ పోలీస్ బృందం, డాగ్ స్క్వాడ్ పోలీసులు సోమవారం పట్టణంలోని మండల పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు భద్రత చర్యల్లో భాగంగా గణేష్ మండపాల దగ్గర, ప్రార్థన మందిరాల వద్ద, గణేష్ విగ్రహాలు నిమజ్జనం చేసి పెద్ద చెరువు వద్ద, ప్రధాన చౌరస్తాలలో తనిఖీలు నిర్వహించారని ఎస్పీ యోగేష్ గౌతమ్ తెలిపారు. ఎక్కడైనా అనుమానాస్పదంగా లేదా రెండు మూడు రోజులు ఒకేచోట వాహనాలు నిలిపి ఉంచిన బ్యాగులు కనబడిన, ఎవరైనా అనుమానాస్పదంగా సంచరించిన ఆ సమాచారం సంబంధిత పోలీసులకు లేదా డయల్ 100కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని ఎస్పీ తెలిపారు. నవరాత్రి ఉత్సవాలు, మిలాద్ ఉన్ నబి పండ గల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు భద్రత చర్యల్లో భాగంగా తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.

## సమస్యల వలయంలో వసతి గృహాలు

(మొదటి పేజీ తరువాయి)

విద్యార్థులు తమ ఇండ్లను తెచ్చుకొని గడపాల్సిన పరిస్థితి ఏర్పడింది. తలుపులు, కిటికీలు, టాయిలెట్స్ లేకపోవడం, వసతి గృహాల ఆవరణలో పరిశుభ్రత లేకపోవడం వల్ల దోమలు సంచరించి రోగాల భారిన పడే అవకాశాలు ఉన్నాయి.బాలికల వసతి గృహంలోటాయిలెట్స్ సరిగ్గా లేకపోవడం,ప్రహరిగోడ లేకపోవడం,తాగునీటికి నీరు లేకపోవడం, డ్రైనేజీ వాటర్ స్టోరేజీతో దోమలు,ఈగలు వ్యాప్తి చెందడంలో విద్యార్థులు సీజనల్ వ్యాధులకు గురవుతున్నారు. ప్రభుత్వ వసతి గృహాల నిర్వహణలో ఎక్కడ కూడా లోపంజరగకుండా చూస్తూ పేదింటి విద్యార్థులకు నాణ్యమైన విద్య, భోజనాన్ని అందించి వారి బంగారు భవిష్యత్తుకుపునాదులు వేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వ ఆలోచన మేరకు జిల్లా ఉన్నతాధికారులు స్పందించి వసతి గృహాలను సందర్శించి తగు చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## తెగిన బీమా కాల్వను పూడ్చేది ఎప్పుడో?

(మొదటి పేజీ తరువాయి)

వచ్చి ప్రస్తుతం తెగిపోయిన దగ్గరనే తెగిపోవడం జరిగింది. అదే స్థానంలో మళ్లీ తెగిపోవడం వల్ల ప్రతిసారి మరమ్మతులు చేయించిన ఈ కాలువ ఉంటుందా అన్నది. అనుమానాలకు తావిస్తుంది. గత సంవత్సరం మరమ్మతులకు ఉపయోగించిన నిధులు ఈ సంవత్సరం నీటిపాలే అయ్యాయని రైతులంటున్నారు. అయితే ఈ కాలువ కు వర్షపు పాటు నీళ్ల అక్కడక్కడ ఉన్న చెరువు పాట నీళ్ల ఇందులోనే కలవడం వల్ల వర్షాలు ఎక్కువ వచ్చినటువంటి సమయంలో కాలువలో నీరు పట్టకుండా ప్రవహిస్తున్న సందర్భంగా ఎక్కడో ఒక చోట తెగిపోవడానికి ఆస్కారం ఏర్పడింది. ఈ కాలువను ఇరువైపులా ఉన్న లేవల్ను పెంచితేనే ఇది సరిగ్గా ఉంటది అని రైతులు అంటున్నారు. తక్షణమే మరమ్మతు చేపట్టి రైతులకు సాగునీరు అందించాలని కోరుతున్నారు.

## ప్రవక్త చూపిన మార్గమే అనుసరణీయం

◆ మౌలానా మహమ్మద్ సాజీద్ పాషా చిస్తీ ◆ ఘనంగా మొహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త:** మహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం చూపిన మార్గం అనుసరిస్తే స్వర్గలోక ప్రాప్తి జరుగుతుందని హైదరాబాద్ జామియా నిజామీయా అరబి యూనివర్సిటీ ఆలీమ్ ఫాజిల్ మౌలానా మహమ్మద్ సాజీద్ పాషా చిస్తీ అన్నారు. ఆదివారం రాత్రి జామియా మస్జిద్‌లో మిలాద్ ఉన్ నబీ సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా మౌలానా మహమ్మద్ సాజీద్ పాషా చిస్తీ అధ్యాత్మిక ప్రసంగాన్ని వినిపించారు. మొహమ్మద్ ప్రవక్త సూచించిన బోధనలు అనుసరిస్తే అల్లా కృపకు పాత్రులు అవుతామన్నారు. ఇస్లాం మతం పవిత్రమైనదని, అల్లా మన కోసం అన్ని సృష్టించారని, అల్లా కోసం మన ప్రవక్త సూచించిన దారిలో నడుస్తూ మానవజన్మను సఫలీకృతం చేసుకోవాలన్నారు. దీంతో పాటు మొహమ్మద్ ప్రవక్త జీవిత విశేషాలను వివరించారు. అనంతరం పలు అధ్యాత్మిక కార్యక్రమాలతో జాగరణ మహోత్సవం ముగిసింది. సోమవారం ఉదయం మొహమ్మద్ ప్రవక్తకు చెందిన వస్తువులు ఆసార్ ఏ ముబారక్ ప్రదర్శన ఉంచారు. మస్జిద్ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముస్లిం మత పెద్దలు, ముస్లింలు పెద్ద సంఖ్య లో పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మౌలానా మహమ్మద్ సాజీద్ పాషా చిస్తీ

**ఆసారే ముబారక్ జియారత్:** జామ మస్జిద్‌లో భద్రపరిచిన మహమ్మద్ ప్రవక్త వస్తువులు, వెంట్రుకలను ఉదయం భక్తుల దర్శనం కోసం ఉంచారు. ప్రత్యేక ప్రార్థన అనంతరం భక్తుల దర్శనం కోసం మహమ్మద్ ప్రవక్త వస్తువులను ప్రదర్శించారు. మధ్యాహ్నం వరకు పురుషులకు, 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు మహిళలు దర్శించుకోవడానికి అవకాశం కల్పించారు. కార్యక్రమంలో ముస్తిం మత పెద్దలు, ముస్లిం సోదరులు తదితరులు ఉన్నారు.

## జడ్చర్ల బస్టాండ్‌లో పని చేయని నిఘానేత్రం

◆ చెలరేగిపోతున్న దొంగలు

**జడ్చర్ల,సెప్టెంబరు16 ప్రభాతవార్త :** జడ్చర్ల బస్టాండ్‌లో నిర్వహణ కరువైంది. పారిశుద్ధ్య చర్యలు చేపట్టకపోగా, సిసి కెమెరాలు కూడా పని చేయకపోవడంతో జేబుదొంగలు చెలరేగిపోతున్నారు. జడ్చర్లలో పద్మావతి కాలనీకి చెందిన ప్రభుత్వ ఉద్యోగి మీనుగ మురళి తన కుటుంబంతో తన స్వగ్రామానికి వెళ్లేందుకు శనివారం జడ్చర్ల బస్టాండ్‌లో బస్సు ఎక్కే క్రమంలో పైన జేబులో ఉన్న తన మొబైల్‌ని దొంగలు చేతివాటం ప్రదర్శించారు. దీంతో అయోమయానికి గురైన మురళి పోలీస్ స్టేషన్‌కు వెళ్లగా తన మొబైల్ పోయిందని తెలుపగా అందుకుగాను పోలీసులు ముందుగా వమీ సేవలో దరఖాస్తు చేసినట్లుబాధితుడు తెలిపాడు.ఇదిలా ఉండగా ద్విచక్ర వాహనాలు పార్కింగ్ స్థలంలో కాకుండా తమ ఇష్టారీతిగా వాహనాలు నిలపడంతో బైకులు చోరీకి గురైన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. ఇదే విషయమై సీఐ ఆదిరెడ్డిని వివరణ కోరగా బైక్‌లను పార్కింగ్ స్థలంలోనేనిలపాలని సూచించారు.పోలీస్ శాఖ తరపున వాహనాలునిలుపరాదని నోటీసుఅతికించినప్పటికి వాహనదారులు పట్టించుకోకుండా బైకులు నిలపడంతో చోరీకి గురవుతున్నట్లు తెలిపారు.

## గంగమ్మ చెంతకు గణనాథుడు

### ఘనంగా వినాయకుని నిమజ్జనోత్సవం



జడ్చర్లలో ఏర్పాటు చేసిన స్వాగత తోరణం వద్ద చిన్నారి నృత్యం



**జడ్చర్ల,సెప్టెంబరు 16 ప్రభాతవార్త :** జడ్చర్ల మున్సిపాలిటీలో సోమవారం ఘనంగా వినాయకుల నిమజ్జనం నిర్వహించారు. విశ్వహిందూ పరిషత్ బాదేపల్లి జడ్చర్ల శాఖ ఆధ్వర్యంలో నేతాజీ చౌరస్తా వద్ద వినాయకులకు స్వాగతం సుస్వాగతం ఏర్పాట్లు చేశారు. అక్కడ ఏర్పాటు చేసిన స్టేజీ వద్ద చిన్నారులు ముత్యాలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి అందరిని ఆకట్టుకున్నారు.నిమజ్జనం వద్ద సిఐఆదిరెడ్డి మున్సిపల్‌కమిషనర్ రాజయ్య ఆధ్వర్యంలో పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. గణేష్ ఉత్సవ కమిటి అధ్యక్షుడుజడ్చర్ల విశ్వహిందూ పరిషత్ నగర కార్యదర్శి పెబ్బేటి అఖిల్‌రెడ్డి,నంబినికిత్, ఏపిజిల్లా ఉపాధ్యక్షుడు జైపాల్‌రెడ్డి,నాయకులు బాదేపల్లిరంజిత్‌బాబు,శ్రీరంగనాయక ఆలయ పరిరక్షణకమిటిఅధ్యక్షుడు కాల్వరామ్‌రెడ్డి,కౌన్సిలర్లు కోట్ల ప్రశాంత్‌రెడ్డి,అంజి,ఉమాశంకర్‌గౌడ్,సారిక రామ్మోహన్,కోనేటి పుష్పలత, నవనీత, విహెచ్ఎ బజరంగ్‌దళ్ సభ్యులు పాల్గొన్నారు.

**బిజినపల్లి,సెప్టెంబరు 16 ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాల్లో నవరాత్రి ఉత్సవాల్లో పూజలు అందుకున్న గణనాథుడు సోమవారం గంగమ్మ చెంతకు చేరాడు. ఆయా గ్రామాల్లో భక్తులు భక్తి శ్రద్ధత మధ్య ఆటపాటలతో మహిళల బొడ్డెమ్మలతో కోలాటాలతో డప్పు వాయిద్యాల మధ్య ఊరేగింపుల నడుమ గంగమ్మ చెంతకు గణనాథులను శోభాయాత్రగా తీసుకెళ్లారు. పాలెం స్టార్‌నేతాజీ యువజన సంఘం సభ్యులు తాము స్థాపించి 40 ఏళ్లు పూర్తి కావడంతో వినాయక నిమజ్జనం అంగరంగ వైభవంగా నిర్వహించారు. నవరాత్రి వేడుకల అనంతరం ఊరేగింపు వేడుకలు, విద్యుద్దీప కాంతులతో నగర వీధులు దేదీప్యమానంగా వెలిగిపోయాయి. వేడుకల్లో మాజీ ఎంపిపి శ్రీనివాసులుగౌడ్, సభ్యులు జహంగీర్ సుల్తాన్, తెప్ప శ్రీను,వడ్ల శ్రీను, జగదీష్, రవిందర్‌రెడ్డి, కిరణ్, నాగరాజుగౌడ్, జ్ఞానేష్, దామోదర్, కృష్ణయ్య, బాలస్వామి, లోకేష్, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

**నారాయణపేట టౌన్,సెప్టెంబరు 16 ప్రభాతవార్త :** పట్టణంలోని శాతవాహన కాలనీ శ్రీ హంసవాహిని స్కూల్లో వరుసగా పదవసారి మట్టి వినాయకుని విద్యార్థులు ప్రతిష్టించి పర్యావరణ పరిరక్షణ మెసేజ్‌ను సమాజానికి అందించారు. ఈ క్రమంలో నవరాత్రులు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించి సోమవారం సాయంత్రం కొండారెడ్డిపల్లి చెరువులో లంబోదరుడిని జలప్రవేశం చేయించారు. ఇంతకు ముందు పాఠశాల ఆవరణలో పూజలు నిర్వహించి అన్నదానం చేపట్టారు. పట్టణ పురవీధుల గుండా శోభాయాత్రగాగణనాథున్ని ప్రత్యేక వాహనంపై ఊరేగించారు. విద్యార్థులు చక్కటి వేషధారణతో కోలాటం, అడుగుల భజనలు చేస్తూ భక్తి పాటలకు నృత్యాలు చేశారు. కార్యక్రమంలో పాఠశాలప్రధానోపాధ్యాయులు రాజేష్‌కుమార్, ఉపాధ్యాయులు సుజాత,తిరుపతి, శ్రీనివాస్, రేవతి, అఖిల, ఉషారాణి, సౌజన్య, అనిత, భారతి, ఉదయ్, కాలనీవాసులు పాల్గొన్నారు.







# సీతారాం ఏచూరి, లక్ష్మీదేవమ్మలకు నివాళి



ఏచూరి సీతారం, లక్ష్మీదేవమ్మల చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు

**మహబూబ్‌నగర్,సెప్టెంబరు 16 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని క్రిస్టియన్‌పల్లి ఆదర్శనగర్ డబుల్ బెడ్‌రూంల వద్ద సిపిఎం పార్టీ శాఖ మహాసభ వెంకటమ్మ అధ్యక్షతన నిర్వహించారు. మహాసభకు ముందుగా సిపిఎం అఖిల భారత కార్యదర్శి సీతారాం ఏచూరి, సిపిఎం ఉమ్మడి జిల్లా నాయకురాలు లక్ష్మిదేవమ్మ ఫొటోలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు కిల్లెగోపాల్ మాట్లాడుతూ సీతారాం ఏచూరి సిపిఎం అఖిల భారత కార్యదర్శిగా మూడు పర్యాయాలు పని చేశారని ఆయన విద్యార్థి దశలోనే సిబిఎస్ఈ పరీక్షల్లో దేశంలోనే ప్రథముడిగా ఉత్తీర్ణత సాధించాడని గుర్తు చేశారు. ఉన్నతస్థాయి కుటుంబంలో ఉన్న కార్మికులు కష్టజీవులు పేదల కోసం జీవితం అంకితం చేశాడన్నారు. ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమంలోనే పేరెన్నిక గన్న నాయకుడని, పార్టీలకతీతంగా సీతారాం ఏచూరిని అందరు అభిమానించే వారన్నారు. ఆయన మరణం దేశానికే గాక ప్రపంచ కమ్యూనిస్టుఉద్యమానికి తీవ్రమైన లోటని కొనియాడారు. లక్ష్మీదేవమ్మ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో సిపిఎం పార్టీ జిల్లా నాయకురాలుగా మహిళా సంఘం ఐద్వా సంఘం జిల్లా కార్యదర్శిగా వివిధ బాధ్యతల్లో పని చేశారని,ఆమె కూడా 13న అనారోగ్యంతో తుది శ్వాస విడిచారని వీరిద్దరి దేహాలను మెడికల్ కాలేజీలకు అప్పగించారని ఆయన తెలిపారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నల్లవెల్లి కురుమూర్తి, సిపిఎంటౌన్ కార్యదర్శి చంద్రకాంత్, అనురాధ, వెంకటమ్మ, మోహనమ్మ పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవాలు ప్రారంభం

**శ్రీఆంజనేయస్వామి ఆభరణాల ఊరేగింపు**



శ్రీఆంజనేయ, ఈశ్వర వెంకటేశ్వర బ్రహ్మోత్సవాలు ప్రారంభమైన దృశ్యం

**చిన్నచింతకుంట,సెప్టెంబరు 16 ప్రభాతవార్త :** మండలంలోని లాల్‌కోట గ్రామంలో శ్రీ ఆంజనేయ, ఈశ్వర, వెంకటేశ్వరస్వామి వార్ల బ్రహ్మోత్సవాలు సోమవారం అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ బ్రహ్మోత్సవాలు మూడు రోజులపాటు కొనసాగుతాయి. సోమవారం శ్రీఆంజనేయ,ఈశ్వర, వెంక టేశ్వరస్వామి వారి వెండి ఆభరణాల ఊరేగింపుతో పాటు అలంకరణ భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. 18న ఈశ్వరాలయంలో రుద్రాభిషేకం, రాత్రికి నందికోళ్ల సేవ, శ్రీఆంజనేయస్వామి దేవాలయం నుంచి హను మంతుడి రథోత్సవము, తెల్లవారుజామున 5 గం.లకు అగ్నిగుండం నిర్వహిస్తారు. 19న శ్రీఆంజనేయస్వామి తీర్థావళి,సాయంత్రం పెద్ద మంగళహారతితో బ్రహ్మోత్సవాలు పరిసమాప్తి అవుతాయని ఆయన దేవస్థాన భజన మండలి సభ్యులు తెలిపారు. ఈ బ్రహ్మోత్సవాలకు చుట్టుపక్కల గ్రామాలనుంచి వంద లాది భక్తులు తరలి వస్తారు. మూడు రోజుల పాటు అఖండ భజనలు, నిత్యాన్నదానాలు నిర్వహిస్తారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దేవస్థాన భజన మండలి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

# పెబ్బేర్‌లో ఎమ్మెల్యే పర్యటన



కాంగ్రెస్ కార్యకర్తకు మన ధైర్యం చెబుతున్న ఎమ్మెల్యే

**పెబ్బేరు సెప్టెంబర్ 16 ప్రభాతవార్త:** వనపర్తి ఎమ్మెల్యే వ్యక్తిగత గన్ మెన్ రాఘవేందర్‌గౌడ్ మేనకోడలు నామకరణం ఫంక్షన్ వారి స్వగృహం 3వ వార్డ్ లో నిర్వహించగా, ఈ శుభకార్యానికి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పెబ్బేరు మండల పార్టీ కాంగ్రెస్ పార్టీ నాయకులు,శ్రేణులు పాల్గొన్నారు.

**కార్యకర్తకు మనోధైర్యం చెబుతున్న ఎమ్మెల్యే..**

పెబ్బేరు మున్సిపాలిటీ కి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు సదానంద రెడ్డి(చిట్టీ బాబు) గడిచిన 10 రోజుల క్రితం నేత్ర (కండ్ల) చికిత్స చేసుకొన్న, విషయాన్ని స్థానిక నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్లగా ,పెబ్బేరు పర్యటనలో వున్న ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి , వారి ఇంటికి వెళ్లి పరామర్శించి త్వరలో కోలుకోవాలని ఆశభావం వ్యక్తం చేసారు.ఎమ్మెల్యే



బాలాజీ ఆగ్రో ఇండస్ట్రీస్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి

వెంట మండలకాంగ్రెస్ పార్టీ నాయకులు,పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.శ్రీ నిత్య నిర్మలాచల రాజయోగ శ్రీ బాల బ్రహ్మేంద్ర స్వాముల వారి దర్మపత్ని శ్రీ సరోజినీ మాంబ సమాధి కార్యక్రమంలో పాల్గొన్న వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.సోమవారం ఎమ్మెల్యే పర్యటనలో భాగంగా పెబ్బేర్‌లో చిలుకూరు బాలాజీ ఆగ్రో ఇండస్ట్రీస్ ఓనర్స్ బూజుల యుగేంధర్ రెడ్డి,సిహెచ్ శ్రీనివాసులు ఆహ్వానం మేరకు ప్రారంభోత్సవ కార్యక్రమాలలో పాల్గొని రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించడం జరిగింది.నూతన మిషన్లకి అంత చేసి మిషను నడిపి చూడడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్‌గౌడ్ మాజీ సర్పంచులు వెంకటేష్ సాగర్,సురేందర్‌గౌడ్ ,కార్యకర్తలు దయాకర్ రెడ్డిభానుప్రకాష్‌రెడ్డి, గంధం రంజిత్ సైకిల్ రాములు ,జగదీశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సకల ప్రాణకోటిని సృష్టించే జగత్పతి విశ్వకర్మ

◆నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్‌రెడ్డి



ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి

**బిజినపల్లి,సెప్టెంబరు 16 ప్రభాతవార్త:** హిందూ పురాణాల ప్రకారం ఋగ్వేదంలో కృష్ణ యజుర్వేదంలో సృష్టికర్తగా విశ్వకర్మను సకల ప్రాణికోటిని సృష్టించే జగత్పతిగా కొల్చుకుంటారని నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ఆనందగిరి కొండపై వెలసిన వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో ఆదివారం విశ్వకర్మ జయంతి ఉత్సవాలను నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ అధర్వణ వేదంలో ఆహార ప్రదాతగా, పురుష సూక్తంలో విరాట పురుషుడిగా విశ్వకర్మ కీర్తి గడించారని చెప్పారు.త్రిమూర్తులలో ఒకరైన బ్రహ్మదేవుని కుమారుడు విశ్వకర్మ అని ఆయన వాహనాలు, ఆయుధాలతో పాటు దేవతల రాజ భవనాల సృష్టికర్త అని చాలా మంది నమ్ముతారని చెప్పారు. శ్రీకృష్ణుడు పాలించిన పవిత్రమైన ద్వారకా నగరాన్ని కూడా విశ్వకర్మ సృష్టించాడని చరిత్ర చెబుతుందన్నారు. ఈ సందర్భంగా విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను సన్మానించారు. అనంతరం విశ్వకర్మ జయంతిని పురస్కరించుకుని మండల కేంద్రంలో శోభాయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళల బొడ్డెమ్మలు, చిన్నారుల కోలాటాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ ప్రత్యేక పూజలు మాజీ సర్పంచ్‌లు అవంతి శంకర్ అమృత్‌రెడ్డి, తిరుపతయ్య, సంఘం నాయకులు శ్రీకాంత్, సురేష్, ప్రభాకర్, ఆచారి, వీరాచారి, శేఖర్, ఆచారి నారాయణచారి, కృష్ణమూర్తి,ప్రవీణ్, మల్లేష్, శివమూర్తి, శ్రీనివాస్, జగదీశ్వర్ పాల్గొన్నారు.

# చేప పిల్లల పెంపకాన్ని పరిశీలించిన సొసైటీ సభ్యులు



చేప పిల్లల పెంపకాన్ని పరిశీలిస్తున్న సొసైటీ సభ్యులు

**బిజినపల్లి,సెప్టెంబరు 16 ప్రభాతవార్త:** ఖానాపూర్ గ్రామంలో దాదాపు 60 ఎకరాలలో చేప పిల్లల పెంపకం కేంద్రాన్ని సోమవారం మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా అధ్యక్షులు వాకిటి ఆంజనేయులు ఆధ్వ ర్యంలో వివిధ మండలాల జిల్లా డైరెక్టర్లు సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు వాకిటి ఆంజనేయులు మాట్లాడుతూ గతనెల రోజులుగా జిల్లాలో ఎడతెరిపి లేని వర్షాల కారణంగా ప్రతి చెరువులు నిండు కుండల్లా ఉన్నాయని ఇలాంటి తరుణంలో మత్స్యకారులు చేప పిల్లలు వదులుకోవడం మంచి అనువైన సమయ మని చెప్పారు. అందుకనుగుణంగా జిల్లాకు అతి సమీపంలో ఖానాపూర్ గ్రామంలో ఇంత పెద్ద ఎత్తున చేప పిల్లల తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం ఆకర్షించదగ్గ విషయం అన్నారు. మత్స్యకారులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ చెరువులలో చేప పిల్లలను వదులుకోవాలని కోరారు. మత్స్యకారులు చేప పిల్లలు ఎక్కడ దొరుకుతాయోనని తెలియక ఆంధ్రప్రదేశ్‌కు వెళ్లి చేప పిల్లలను తెచ్చుకోవడం వలన అధిక భారం పడు తుందని తెలిపారు. ఇక్కడ కూడా అన్ని రకాల చేప పిల్లలు లభ్యమవుతుండడం, అదేవిధంగా రవాణా సౌకర్యం కూడాఉచితంగా ఇస్తుండడం మత్స్య కారులకు లాభదాయకంగా ఉందన్నారు.నాగర్‌కర్నూల్ జిల్లాలో మున్ముందు మత్స్యకారులు ఇలాంటి కేంద్రాలను ఏర్పాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఆయన వెంట జిల్లా ఉపాధ్యక్షులు తుమ్మల అల్లోజి డైరెక్టర్లు అధ్యమోని నరసింహ,వెంకటయ్య, బంగారయ్య, భానుచందర్, వడ్డెమాన్ రాము ఉన్నారు.

## తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం నేడు

**భూత్పూర్, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త :** మంగళ వారం తమ కార్యాలయంలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం నిర్వహిస్తున్నట్లు మండల పరిషత్ అభి వృద్ధి అధికారి(ఎంపీడీఓ) ప్రభాకర్‌చారి ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఉదయం 9గంటలకు జాతీ య పతాకావిష్కరణ కార్యక్రమం ఉంటుందని, మండ లంలోని అన్ని పార్టీల ప్రజాప్రతినిధులు, పురప్రము ఖులు సకాలంలో హాజరుకావాలని ఎంపీడీఓ ప్రభాకర్‌చారి ఆ ప్రకటనలో కోరారు

# ఐదు శతాబ్దాల బానిసత్వం

- ◆నిజాం నిరంకుశ పాలన అంతం
- ◆రజాకార్ల రావణకాష్టకు చరమగీతం
- ◆తెలంగాణ ప్రజల పోరాట ఫలితం
- ◆తెలంగాణ ప్రజలకు స్వాతంత్ర్యం సిద్ధించిన రోజు
- ◆తెలంగాణ స్వాతంత్ర్య(విమోచన) దినం నేడు



నిజాం నవాబు తొత్తులైన రాజాకార్ల కాల్పులకు 11మంది అమరులైన అప్పంపల్లి గ్రామ రావిచెట్టు



సర్దార్ పటేల్ ముందు లొంగిపోతున్న నిజాం నవాబు మీర్ ఉస్మాన్ అలీఖాన్ (ఫైల్)

**భూత్పూర్,సెప్టెంబర్ 16, ప్రభాతవార్త:** యావత్ భారతదేశానికి 1947ఆగష్టు15న స్వాతంత్ర్యం వస్తే నైజాం స్టేట్‌లో ఉండే తెలంగాణ ప్రజలకు మాత్రం 1948 సెప్టెంబర్ 17న వచ్చింది.దేశ తొలి రక్షణ మంత్రి సర్దార్ వల్లభ్‌బాయ్ పటేల్ చొరవ వల్ల దేశంలోని 565సంస్థానాలు విముక్తిని పొంది భారత యూనియన్‌లో కలిసాయి.ఇదే కోవలో నైజాం పరిపాలనలో ఉన్న హైదరాబాద్ సంస్థానం కూడా ఆయన చొరవ వల్ల 1948 సెప్టెంబర్ 17న నైజాం నిరంకుశం నుంచి విముక్తిని పొంది స్వేచ్ఛా వాయువును పీల్చుకుంది. హైదరాబాద్ సంస్థానాన్ని కాకతీయుల తర్వాత తెలంగాణ ప్రాంతం దాదాపు 430 సంవత్సరాలు పరాయి పాలనలోకి వెళ్లిందనే చెప్పాలి.ఈ ప్రాంతాన్ని బహామని సుల్తానులు, కుతుబ్ షాహీలు,మొగలాయిలు,అసఫ్‌జాహీలు పాలించారు.టర్కీ నుంచి వలస వచ్చిన అసఫ్‌జాహీలు మొగలాయిల పాలనలో తాబేదార్లుగా ఉండేవారు.హైదరాబాద్‌ను ఎక్కువ కాలం వీరే ఏలారు.అసఫ్‌జాహీ వంశస్థులలో కడపటి నిజాం మీర్ ఉస్మాన్ అలీఖాన్. ఇతని రాజకీయ నిరంకుశ పాలనలోనే తెలంగాణ ప్రజలు బానిసత్వంలో మగ్గారు.ఐదు శతాబ్దాల పాటు తెలంగాణ ప్రజలు బానిసలుగా నిజాం నవాబు పాలనలో కాలాన్నివెల్లదీసారు.నిజాం నవాబు నిరంకుశపాలనలో నిజాం తొత్తులైన రజాకార్లు తెలంగాణ అమాయక ప్రజలమాన, పాణాలతో చెలగాట మాడుతూ హింసాయుత చర్యలకు పాల్పడ్డారు. దౌర్జాన్యాలు,దోపిడీలకు పాల్పడుతూ తెలంగాణ ప్రజలను దోచుకున్నారు.నిర్దాక్షిణ్యంగా చిత్రహింసలకు గురిచేస్తు అమాయక ప్రజల్ని పీడించారు. హింసాత్మకంగా సంఘటనలు చోటుచేసుకోవడంతో అక్కడక్కడా ప్రజలు తిరుగుబాటు చేశారు.బానిస బతుకునుంచి విముక్తి కోసం కొన్ని గ్రామాలకుచెందిన కొందరు రైతులు ఎదురు తిరిగారు. ఆయుధాలు పట్టి సాయుధ పోరాటం చేశారు.దాదాపుగా ఐదు దశాబ్దాల పాటు నిజాం నిరంకుశ పాలన హైదరాబాద్‌లో సాగింది. దేశంలోని 565 సంస్థాలన్నింటికంటే హైదరాబాద్ సంస్థానం చాలా విశాలమైందని చెప్పవచ్చు.తూర్పున ఆంధ్రా కోస్తా ప్రాంతం,పశ్చిమాన కర్నాటక, మహా రాష్ట్ర ప్రాంతాలు, ఉత్తరాన మధ్యప్రదేశ్ గ్వాలియర్ వరకు, దక్షిణాన రాయలసీమ ప్రాంతాలు నవాబు సంస్థానం పరిధిలో ఉండేవని చరిత్ర చెబుతోంది. పాలమూరు జిల్లాలో ఎక్కువగా 13 సంస్థానాలు ఉండేవి.వీటిలో గద్వాల,ఆత్మకూర్, కొల్లాపూర్, వనపర్తి సంస్థానాలు చాలా పేరెన్నికగన్నవని చెప్పవచ్చు. నిజాం నవాబులలో మీర్ ఉస్మాన్ అలీఖాన్ చాలా ఏండ్లు గొల్కొండను రాజధానిగా చేసుకుని హైదరా బాద్ సంస్థానాన్ని పాలించాడు.క్రీ.శ.1518నుంచి 1948వరకు తెలంగాణ హైదరాబాద్ సంస్థానం,నిజాం స్టేట్‌ను కుతుబ్‌షాహీ, అసఫ్ జాహీ వంశస్థులు పాలించారు.నైజాం నవాబులలో 7వ నిజాం నవాబు మీర్ ఉస్మాన్ అలీఖాన్.ఇతని పాలన లోనే తెలంగాణ ప్రజలు బానిస బతుకీడ్చారు.నిజాం తన రక్షకులుగా రాజాకార్లనేర్పాటు చేసుకున్నాడు.వీరు తెలంగాణ తాడిత,పీడిత ప్రజల్ని క్రూరంగా హింసించారు.రజాకార్లకు నాయకత్వం వహించిన వాడు ఖాసిం రజ్వీ.ఇతడు చాలా క్రూరుడు.నీచుడని చెప్పాలి. ఇతని నేతృత్వంలో రజాకార్లు తెలంగాణ ప్రజల మాన, ప్రాణాలతో చెలగాటమాడుతూ, కప్పం కింద దొరికిందంతా తోచుకున్నారు.వరంగల్ జిల్లా



రజాకార్లు కాల్పులు జరిపిన బైరాన్‌పల్లి కోట

నైజాం నిరంకుశాన్ని వ్యతిరేకించిన ఏకైక జిల్లాగా తెలంగాణలో పేరుగాంచింది.వరంగల్‌తో పాటు నల్గొండ, మెదక్,మహబూబ్‌నగర్ జిల్లాలు నైజాం ప్రభుత్వాన్ని వ్యతిరేకించిన ప్రాంతాలని చెప్పవచ్చు.రజా కార్ల రావణకాష్టలో కాలిబూడిదైన ప్రాంతం వరంగల్ జిల్లా వీరబైరాన్‌పల్లి,ఇక్కడ రైతులు,అమాయక ప్రజల్ని నైజాం తొత్తులైన రజాకార్లు 96మంది ఆమాయక ప్రజల్ని ఊచకోత కోశారు.దేశంలో జలియన్‌వాలా బాగ్ తర్వాత బైరాంపల్లిని మరో జలియన్‌వాలా బాగ్ అని కవులు,మేధావులు ఈ దురంతా న్ని తమ రచనల్లో రాసుకున్నారు.నిజాంప్రభుత్వానికి వ్యతిరేకంగా రైతులు, కమ్యూనిస్టులేకమై సాయుధ పోరాటానికి శ్రీకారం చుట్టారు. వీర వనిత చాకలి ఐలమ్మ,కొమరయ్య, రావి నారాయణరెడ్డి వంటి యోధులు తెలంగాణ విముక్తి కోసం సాయుధ పారాటం చేశారు.ఇక పాలమూరు జిల్లాలోని చింతకుంట మండలంలోని అప్పంపల్లిలో కూడా గ్రామ చావిడి వద్ద రావి చెట్టుకింద కూర్చున్న 11మంది రైతులపై రజాకార్లు విచక్షణా రహితంగా కాల్పులు జరిపి దారుణ, మారణ కాండకు పాల్పడ్డారు.దీంతో అప్పంపల్లిలోని రావి చెట్టుకింద రైతులు,అమాయక ప్రజలు పిట్టలు రాలినట్టు రాలి అసువులు బాసారు.వీరిలో బెల్లం నాగన్న,తంగెడి రాంరెడ్డి, లక్ష్మారెడ్డి ముఖ్యులు.రజాకార్ల రావణ కాష్టకు పరాకాష్టగా అప్పంపల్లిలోని రావి చెట్టు ఇప్పటికి సజీవ సాక్ష్యంగా ఉంది. పాలమూరు జిల్లా కేంద్రంలోని తూర్పుకమాన్, గడియారం చౌరస్తా పాన్ చౌరస్తా వంటి ప్రాంతాలు నిజాం నవాబును ధీటుగా ఎదుర్కొనేందుకు జిల్లా ప్రజలు పన్నాగాలు పన్నిన ప్రదేశాలని చెప్పవచ్చు. దీంతో పాటు బైరాన్‌పల్లి కోట బురుజు కూడా రజాకార్ల హింసాత్మక కాల్పులకు సజీవ సాక్ష్యంగా ఉంది. హైదరాబాద్‌లో జరుగు తున్న నిజాం దురాగతాలు ఆనోట,ఈనోటా తిన్నగా ఢిల్లికి చేరాయి.నాటి తొలి ప్రధాని పండిత జవహార్‌లాల్ నెహ్రూ అనుమతితో మంత్రి వర్గంలో రక్షణశాఖ మంత్రిగా ఉన్న భారత ఉక్కు మనిషి సర్దార్ వల్లభ్ బాయ్ పటేల్ ఆదేశాల మేరకు ఆపరేషన్ పోలో నిర్వహించి సైనిక చర్య తీసుకోగా ఏడో నిజాం నవాబు మీర్ ఉస్మాన్ అలీఖాన్ లొంగిపోయాడు. దీంతో నిజాం నిరంకుశ పాలన తెలంగాణలో అంతమైంది. దేశానికి 1947 ఆగష్టు 15న స్వాతంత్ర్యం వస్తే తెలంగాణకు మాత్రం1948 సెప్టెంబర్ 17న వచ్చిందని చెప్పాలి.అంటే తెలంగాణ ప్రజలకు స్వాతంత్ర్యం ఏడాది 32రోజుల తర్వాత వచ్చి స్వేచ్ఛా వాయువులు పీల్చుకున్నారని చెప్ప వచ్చు. తెలంగాణ కు స్వాతంత్ర్యం వచ్చిన రోజు సెప్టెంబర్ 17ను కొందరు విలీన దినమని,మరికొందరు విమోచన దినమని చెబుతారు. ఏదేమైనా నాటి ఉపప్రధాని,రక్షణశాఖ మంత్రి సర్దార్ వల్లభ్ బాయ్ పటేల్ చొరవ వల్ల,ఆ మహానుభావుడు చేపట్టిన సైనిక చర్య(ఆపరేషన్ పోలో) వల్ల తెలంగాణ ప్రజలకు నైజాం పాలన నుంచి 1948 సెప్టెంబర్ 17న విముక్తి లభించి తెలంగాణ ప్రజలు స్వేచ్ఛావాయువులు పీల్చుకుంటూ స్వాతంత్ర్య ఫలాలుఅనుభవిస్తున్నారని చెప్పక తప్పదు.తెలంగాణ ప్రజల స్వాతంత్ర్యం దినం రోజును కొన్ని రాజకీయ పార్టీలు తమ రాజకీయ లబ్ధికోసం దీన్ని విలీన దినమని,మరికొన్ని పార్టీలు విమోచన దినమని అభివర్ణిస్తున్నాయి.ఎవరేం చెప్పిన సెప్టెంబర్ 17ను తెలంగాణ ప్రజలు విమోచన దినంగా పేర్కొంటూ సంబురాలు నిర్వహిస్తున్నారు.

# మాజీ మంత్రి లక్ష్మారెడ్డికి ఎంపీ డీకే అరుణ పరామర్శ



లక్ష్మారెడ్డిని పరామర్శిస్తున్న ఎంపీ డీకే అరుణ, నాయకులు

**జడ్చర్ల, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త:** మాజీ మంత్రి సీ లక్ష్మారెడ్డి సతీమణి శ్వేతారెడ్డి అనారోగ్యం కారణంగా గత సోమవారం రాత్రి తుది శ్వాస విడిచిన సంగతి తెలిసిందే. వారి స్వగ్రామం నాగర్‌కర్నూల్ జిల్లా ఆవంచకు నిత్యం వందలాదిగా వివిధ రాజకీయ పార్టీల నాయకులు, సంఘాల నాయకులు, అధికారులు, వారి శ్రేయోభిలాషులు లక్ష్మారెడ్డిని కలుస్తూ పరామర్శిస్తున్నారు. సోమవారం ఎంపీ డీకే అరుణ గ్రామానికి చేరుకొని లక్ష్మారెడ్డిని పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.భగవంతుడు ఆయనకు మనోధైర్యం కల్పించాలని పేర్కొన్నారు. ఆమెతోపాటు బీజేపీ మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు పి శ్రీనివాస్‌రెడ్డి,రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యురాలు పద్మజారెడ్డి, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు సాహితీరెడ్డి, నియోజకవర్గ నాయకురాలు బాలాత్రిపుర సుందరి, నాయకులు కిరణ్‌కుమార్, తిరుపతి, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అనుమానాస్పద స్థితిలో యువతి మృతి

◆గచ్చిబౌలిలోని ఓ ప్రైవేట్ హోటల్లో ఘటన

**జడ్చర్ల,సెప్టెంబరు16 ప్రభాతవార్త :** జడ్చర్ల పట్టణం కావేరమ్మపేటలో అద్దెకుంటున్న ఓ యువతి హైద్రాబాద్ గచ్చిబౌలిలోని ఓ ప్రైవేట్ హోటల్‌లో అనుమానాస్పదంగా మృతి చెందింది. యువతిని రేప్‌చేసి హత్యచేసి ఆత్మహత్యగా చిత్రీకరించినట్లు తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. యువతి రెడ్ స్టోన్ హోటల్లో తెల్లవారుజామున శవమై కనిపించడంతో గచ్చిబౌలి పోలీసులకు హోటల్ సిబ్బంది సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసు అధికారులు జడ్చర్లకు చెందిన యువతిగా గుర్తించారు. ప్రైవేట్ ఆసుపత్రిలో స్టాఫ్ నర్సు చేసిన యువతి స్నేహితులు మోనా, జీవన్‌తో పాటు కలిసి హోటల్‌కు వెళ్లిందని బంధువులు చెబుతున్నారు. రేప్‌చేసి ఉరివేసి చంపారని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. అనుమానాస్పద మృతిగా పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. హోటల్ రూమ్‌లో రక్తపు మరకలు, భారీగా మద్యం బాటిళ్లు లభించినట్లు తెలుస్తుంది. యువత మృతదేహాన్ని ఉస్మానియా దవాఖానకు తరలించినట్లు పోలీసులు తెలిపారు. ఇద్దరు అనుమానిత యువకులను అదుపులోకి తీసుకున్నారు. ఇలా ఉండగా యువతి తల్లిదండ్రులు జడ్చర్లలోని కావేరమ్మపేటలో అద్దె ఇంట్లో నివాసముంటున్నారు. కోస్గి మండలానికి చెందిన యువతి తల్లిదండ్రులు పోలేపల్లి స్టేజిలో ఉద్యోగం నిమిత్తం జడ్చర్లకు వచ్చి అక్కడే గత మూడేళ్లుగా జీవనం సాగిస్తున్నారు.

# ప్రశాంతంగా గణేష్ నిమజ్జనం

**మక్తల్,సెప్టెంబరు 16 ప్రభాతవార్త :** మండలంలోని చిట్యాల, కర్ని, ఖానాపూర్, పస్పుల, అనుగొండ తదితర గ్రామాల్లో సోమవారం గణేష్ నిమజ్జన వేడుకలు ప్రశాంతంగా ముగిశాయి. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ప్రత్యేకంగా అలంకరించిన గణేష్ ప్రతిమల ముందు యువత, మహిళలు, చిన్నారులు ఆటపాటలతో ముందుకు సాగుతూ ఆకట్టుకున్నారు. అనంతరం పస్పుల సమీపంలోని కృష్ణా నదిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం నిమజ్జనం చేశారు.

# గద్వాలలో రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు

**తలపడుతున్న ఏపీ, తెలంగాణ జట్లు**



ఎస్ఎస్ఆర్, ఎస్ఆర్ పాఠశాలల జట్ల మధ్య జరుగుతున్న క్వాటర్ ఫైనల్ మ్యాచ్

**గద్వాల సెప్టెంబర్ 16 ప్రభాతవార్త:** సీబీఎస్ఈ సౌత్ జోన్ రాష్ట్రాల బాలుర కబడ్డీ పోటీలు గద్వాల మండలం వీరాపురం గ్రామంలోని ఎస్ఆర్ విద్యానికేతన్ ఇంటర్నేషనల్ పాఠశాలలో ఉత్సాహంగా సాగుతున్నాయి. ఆంధ్రప్రదేశ్,తెలంగాణ రాష్ట్రాల నుండి సుమారు 70 జట్లు పాల్గొన్నాయి.అండర్ 14 నుంచి 12 జట్లు,అండర్ 17 నుంచి జట్లు పాల్గొన్నాయి.అండర్ 19 నుంచి 10 జట్లు రసవత్తరంగా తలపడ్డాయి.మొదటి రౌండ్ లో భాగంగా ఓబుల్ రెడ్డి పబ్లిక్ స్కూల్ జట్టు విజయం సాధించి.జీవ గురుకుల్,వివేకానంద స్కూల్ జట్టు తలపడగా జీవ గురుకుల్ జట్టు గెలుపొందింది.సీఆర్ పీఎస్ స్కూల్ జాన్సన్ గ్రామర్ స్కూల్ జట్లు తలపడగా సీఆర్పీఎఫ్ స్కూల్ గెలుపొందిఇంది. పల్లవి మోడల్, శ్రీ ప్రకాశ్ విద్యానికేతన్ జట్లలో శ్రీ ప్రకాశ్ విద్యానికేతన్ జట్టు విజయం సాధించింది.ఎస్ఆర్ విద్యానికేతన్ ఇంటర్నేషనల్,ఎస్కేవీఎం జట్టు తలపడగా ఎస్ఆర్ విద్యానికేతన్ ఇంటర్నేషనల్ స్కూల్ జట్టు విజయం సాదించింది.రెండో రౌండ్లో స్వామి నారాయణ స్కూల్ ,డా. వరలక్ష్మి జట్లలో డా. వరలక్ష్మి జట్టు గెలుపొందింది.



కాకతీయ,ఫార్చునే బట్టర్ ఫ్లై పాఠశాలల జట్ల మధ్య జరుగుతున్న మ్యాచ్

అదేవిధంగా అండర్ 19 లె విభాగంలో సెమీ ఫైనల్ లో హార్వెస్ట్ స్కూల్,హీల్ పాఠశాల జట్ల మధ్య హోరాహోరీగా జరిగిన పోటీలో హీల్ పాఠశాల జట్టు గెలుపొందింది. అండర్ 17 విభాగం లో కాకతీయ, ఫార్చున్ పాఠశాలల మధ్య జరిగిన మ్యాచ్ లో కాకతీయ పాఠశాల జట్టు గెలుపొందింది.అండర్ 14 మొదటి సెమీ ఫైనల్ లో ఎస్ఎస్ఆర్, గద్వాలకు చెందిన ఎస్ఆర్ విద్యానీకేతన్ పాఠశాలల మధ్య జరిగిన మ్యాచ్‌లో ఎస్ ఆర్ విద్యానీకేతన్ గెలుపొందింది. ఎస్ ఆర్ విద్యానీకేతన్ 38 పాయింట్స్ సాధించగా ,ఎస్ఎస్ఆర్ జట్టు26 పాయింట్స్ సాధించింది. అండర్ 17 లో హీల్ పాఠశాల జట్టు30 పాయింట్స్ సాధించగా,విశ్వ శాంతి జట్టు కేవలం 8 పాయింట్స్ సాధించింది. హోరా హోరిగా జరిగిన కబడ్డీ పోటీలను తిలకించేందుకు ప్రజలు పెద్దఎత్తున తరలి వచ్చారు.పాఠశాల డైరెక్టర్స్ రాముడు,శ్రీకాంత్, జ్యోషి ప్రిన్సిపల్ వినోజ్,పీఈటీల అసోషియేషన్ అధ్యక్షుడు కృష్ణయ్య,పీఈటీలు రాజేందర్, సతీష్, ప్రీతి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె తాత్కాలిక విరమణ



సమ్మె విరమించుకుంటున్న పంచాయతీ కార్మికులు

**మహ్మదాబాద్,సెప్టెంబరు 16 ప్రభాతవార్త :** సోమవారం గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటి యు ఆధ్వర్యంలో గత నాలుగు రోజులుగా జరిగిన సమ్మెలో భాగంగా సోమవారం మహ్మదా బాద్ చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి మాట్లాడుతూ సంవత్సరం పాటు జీతాలు పెండి ంగ్‌లో ఉండడం, జిల్లా అధికా రుల నిర్లక్ష్యం ఫలితంగా ఇవ్వ లేదని, తక్షణమే జీతాలు చెల్లిం చాలని డిమాండ్ చేశారు. ఈ విష యమై జిల్లా కలెక్టర్‌కు నియోజకవర్గ ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డికి, డిపిఓ, ఎంపిఓ, ఎంపిడిఓ దృష్టికి విషయం చెప్పామని అయినాజీతాలు పెండింగ్‌లో పెట్టడాన్ని నిరసిస్తూ కార్మికులు నాలుగు రోజులుగా సమ్మె నిర్వహించామని, రాస్తారోకో అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల ప్రెసిడెంట్ నంచర్ల మాజీ సర్పంచ్ నారాయణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కమతం విష్ణువర్ధన్‌రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ డిసిసిబి డైరెక్టర్ రాజేందర్‌రెడ్డి, మహ్మదాబాద్ మాజీ ఉపసర్పంచ్ అశోక్, మాజీ ఎంపిటిసి వేణుగౌడ్ ఆధ్వర్యంలో సమ్మె శిబిరానికి గ్రామ పంచాయతీ సెక్రటరీని, ఎంపిఓను పిలిపించి వారి సమక్షంలోనే వారి ఆరు నెలల వేతనము ఒక్కొక్కరికి రూ.50వేల చొప్పున వేయిస్తానని సెక్రెటరీ రాఘవేందర్‌రెడ్డి హామీ ఇవ్వడంతో మండల కాంగ్రెస్ నాయకులు హామీ ఇవ్వడంతో స్వీట్లు తినిపించి సమ్మె చేసిన కార్మికులను కాంగ్రెస్ నాయకులు అభినందించారు. సమ్మెను తాత్కాలికంగా విరమించినట్లు జిల్లా సిఐటియు కార్యదర్శి కురుమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. ఒకవేళ జీతాలు ఇవ్వకుంటే అందరూ కలిసి మళ్లీ పోరాటం చేస్తామని తెలిపారు. ఇందులో శివరాములు, రఘు, చంద్రమ్మ, వెంకటమ్మ, వెంకటయ్య, లైట్ల వెంకటయ్య, రాములు, నాగమణి మిగతా కార్మికులందరూ హర్షం ప్రకటిస్తూసమ్మెను విరమించినట్లుఅందరూ ఏకగ్రీవంగా నిర్ణయించి పనులు చేస్తామని హామీ ఇచ్చారు.